జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 12 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 285 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

## తెలంగాణతో పోలిస్తే జీఎస్‌డీపీలో
# ఏపీ రూ. 87,000 కోట్ల లోటు



- 28వ తేదీలోగా అన్ని శాఖలు ఈ-ఆఫీసుకు అనుసంధానం
- రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచీగా మంత్రులు, కార్యదర్శుల సమావేశం
- వాట్సాప్ గవర్నెన్స్‌లో 158 సేవలు
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

**అమరావతి**

రాష్ట్ర అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులను బాగస్వామ్యం చేస్తూ వారికి దశ దిశ నిర్ధేశించే విధంగా మరియు రాష్ట్రాభివృద్ధికి ఒక దిక్సూచీగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అద్యక్షతన రాష్ట్ర మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖమాత్యులు కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర మంత్రులను, కార్యదర్శులను కార్యోన్ముఖులుగా చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలను ఈ సమావేశంలో జారీ చేయడం జరిగిందన్నారు. ఫైళ్ల క్లియరెన్సును వేగవంతం చేయాలని, ఫైనాన్స్ కు సంబంధించినవి మినహా మరే ఇతర ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారన్నారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన ఫైనాస్సుకు సంబందించిన ఫైళ్లను సి.ఎస్.తో చర్చించి- మిగతా3లో

## ఫైళ్ల పరిశీలనలో
# వేగం పెరగాలి

- ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి
- సంపద సృష్టించి పేదలకు పంచాలి
- సమర్థ నాయకత్వం ఉంటేనే అది సాధ్యమవుతోంది
- గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుక బడిపోయాం
- ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం
- వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించినప్పుడే మంచి ఫలితాలు
- స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని నిర్దేశించుకొన్నాం
- 15 శాతం వృద్ధి రేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి
- ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలి: సీఎం చంద్రబాబు




**అమరావతి**

మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 5 నిముషాలు ముందుగానే వచ్చిన చంద్రబాబు మీటింగ్‌కు మంత్రులు, కార్యదర్శులు సరైన సమయానికి రాకపోవడంతో సీఎం సీరియస్ అయ్యారు. వారి కోసం 10 నిముషాల సేపు ఐదో బ్లాక్ లో వేచి ఉన్నారు. సమావేశాలకు సైతం సమయం పాటించక పోవటంపై సీఎం అందరికీ క్లాస్ తీసుకున్నారు. ఇక నుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ వర్క్ చేస్తూనే సమయ పాలన కూడా చేయాలని మంత్రులు, అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పడినప్పుడల్లా.. ఏదో ఒక సవాల్ ఉండేదని.. కానీ ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గత ఐదేళ్లలో గాడి తప్పిన పాలనను తాము 8 నెలల్లో గాడిలో పెట్టే ప్రయత్నం చేశామన్నారు. ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నామని వివరించారు. ఫైళ్ల పరిశీలనలో వేగం పెరగాల్సి ఉందని - మిగతా3లో

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే..
# కేసు నమోదు



- మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నాం
- గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకువచ్చారు.
- గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి**

మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మధ్య కాలంలో మద్యం విషయంలో వైఎస్ జగన్ ఏమీ చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు. తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి వస్తాయని భయపడుతున్నారని చెప్పారు. ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. - మిగతా3లో



## పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం

- మానవాళికి దిశానిర్దేశం చేసేందుకు ఏఐ అవసరం
- లక్షలాది జీవితాలను మార్చేది ఏఐ
- ఫ్రాన్స్ ఏఐ సమ్మిట్‌లో ప్రధాని మోదీ..
- "మానవజాతి దిశను నిర్దేశించే ఏఐ యుగం ప్రారంభంలో మనం ఉన్నాం
- భారతదేశం తన వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తనదైన భాషా ప్రధాన ఏఐ నమూనాను సృష్టిస్తోంది
- కంప్యూటింగ్ వనరులను సమీకరించడానికి ఇండియాకు ఒక ప్రత్యేకమైన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య నమూనా ఉంది

## గ్రామ స్వరాజ్య స్థాపనకు
# చర్యలెన్నో తీసుకున్నాం

- పార్టీ సీనియర్ నేతలతో వైఎస్ జగన్ సమావేశం
- మన హయాంలో గ్రామ స్వరాజ్య స్థాపనకు అనేక చర్యలు తీసుకున్నాం
- స్థానిక సంస్థల బలోపేతానికి ఎంతో కృషి చేశాం
- ఆర్థికంగా వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టాం
- స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుంది



**గుంటూరు**

స్థానిక ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పంచాయితీరాజ్ విభాగం డైరీ 2025ని ఆయన ఆవిష్కరించారు. మన హయాంలో గ్రామ స్వరాజ్య స్థాపనకు అనేక చర్యలు తీసుకున్నాం. స్థానిక సంస్థల బలోపేతానికి ఎంతో కృషి చేశాం. ఆర్థికంగా వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టాం. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ - మిగతా3లో

# ఈవీఎంల్లో డేటాను డిలీట్ చేయవద్దు

- ఈవీఎంల్లో నిక్షిప్తమైన డేటాపై అనుమానాలు వ్యక్తం చేస్తూ పిటీషన్
- డేటా డిలీట్ చేసే ప్రక్రియనుబ చేపట్టవద్దని ఎన్నికల కమిషన్‌కు ఆదేశం
- ఎన్నికల పూర్తియిన తర్వాత ఈవీఎంలకు సంబంధించి ఎలాంటి నిర్దిష్ట ప్రమాణాలు పాటిస్తున్నారో చెప్పాలని ఈసీకి స్పష్టం
- వివిధమైన డేటాను ఈవీఎంల నుంచి తొలగించవద్దు
- అదే సమయంలో ఏ తరహా డేటాను అందులో రీలోడ్ చేయవద్దు'



# ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు..

- టీడీపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు..
- స్టీల్ ప్లాంట్ అంశంపై ఏనాడు వైసీపీ నేతలు మాట్లాడలేదు
- 7 నెలల్లో రాష్ట్రానికి ఎన్నో నిధులు తీసుకొచ్చాం
- వైసీపీ నేతలు కేసులు నుంచి తప్పించుకోవడం కోసం ఇవన్నీ మాట్లాడుతున్నారు



# పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్నారు. ఇవాళ పారిస్‌లో జరుగుతున్న ఏఐ శిఖరాగ్ర సమావేశంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుల్ మెక్రాన్‌లో కలిసి ప్రధాని మోదీ అధ్యక్షత వహించిన ఆయన..ఈ సమావేశంలో పలు విషయాల గురించి ప్రసంగించారు. మానవుల దైనందిన జీవితాల్లో కృత్రిమ మేధస్సు ఎలా కీలక పాత్ర పోషిస్తుందనే దాని గురించి విస్తృతంగా చర్చించారు. ఏఐ ప్రయోజనాలను అందరితో పంచుకోవాలని చెబుతూనే.. కృత్రిమ మేధస్సు పక్షపాతం చూపించే గురించి కూడా హెచ్చరించారు.

**ఏఐ యుగం ప్రారంభంలో ఉన్నాం: మోదీ**

పారిస్‌లో జరిగిన ఏఐ యాక్షన్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "మానవజాతి దిశను నిర్దేశించే ఏఐ యుగం ప్రారంభంలో మనం ఉన్నాం" అని అన్నారు. భారతదేశం తన వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తనదైన భాషా ప్రధాన ఏఐ నమూనాను సృష్టిస్తోందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంప్యూటింగ్ వనరులను సమీకరించడానికి ఇండియాకు ఒక ప్రత్యేకమైన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య నమూనా ఉందని..



దీనిని స్టార్టప్‌లు, పరిశోధకులకు సరసమైన ధరకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. భవిష్యత్తులో ఏఐ టెక్నాలజీ రూపకల్పనలోని అనుభవాలను, నైపుణ్యాలకు భారతదేశం ఇతర దేశాలతో పంచుకోవడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

**పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం: మోదీ**

"మనమంతా మన వనరులను, ప్రతిభను ఒకచోట చేర్చుకోవాలని ప్రధాని మోదీ ఏఐ సమ్మిట్‌లో వెల్లడించారు. నమ్మకమైన, పారదర్శకతను పెంపొందించే ఓపెన్ సోర్స్ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని.. పక్షపాతం లేని నాణ్యమైన డేటాసెట్‌ల ను అభివృద్ధి చేసి ప్రపంచానికి ప్రయోజనం చేకూర్చాలని అన్నారు. ఏఐ అనేది ప్రజలే కేంద్రీకృతంగా పని చేసేలా ఉం డాలి. సైబర్ భద్రత, తప్పుడు సమాచారం, నకిలీలకు సంబం ధించిన ఆందోళనలను మనమే పరిష్కరించాలి" అని తెలిపారు.

**లక్షలాది జీవితాలను మార్చేది ఏఐ: మోదీ**

ప్రధానమంత్రి మోదీ ఏఐ లక్షలాది మంది జీవితాలను మార్చడానికి ఎలా సహాయపడుతుందో ఏఐ శిఖరాగ్ర సదస్సులో వివరంగా చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం ఇలా మరిన్ని రంగాలకు కృత్రిమ మేధ విస్తరణ చేయవచ్చని ఆయన అన్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సులభంగా, వేగంగా చేరుకునే ప్రపంచాన్ని సృష్టించడంలో కూడా ఏఐ తప్పక సహాయపడుతుందని ఉద్ఘాటించారు.

## రేపటి నుంచి మహా కుంభమేళాలో..
# ఈ సమయాల్లో నో వెహికల్ జోన్ రూల్.. రూట్ మ్యాప్ విడుదల

మహా కుంభమేళాలో రేపు (ఫిబ్రవరి 12) మాఘ పూర్ణిమ రాజస్నానం. ఈ సందర్భంగా బుధవారం అమృత స్నానం చేయాలని భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. కొన్ని రోజుల ముందు నుంచే ప్రయాగ్‌రాజ్ చుట్టు పట్ల రెండు రోజుల ముందు నుంచే దాదాపు 300 కి.మీ. మేర వాహనాలు నిలిచిపోయాయి. వేలాది మంది భక్తులు దాదాపు 30 గంటలుగా ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నారు. మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో ఉంచుకుని మహా కుంభమేళాలో జనసమూహ నియంత్రణకు నో వెహికల్ జోన్ రూల్ తీసుకొచ్చింది యూపీ ప్రభుత్వం. ఏయే సమయాల్లో ఈ నిబంధన జాతర జరిగే ప్రాంతంలో వర్తిస్తుందో రూట్ మ్యాప్ విడుదల చేసింది.

**ప్రయాగ్‌రాజ్‌లో భారీ ట్రాఫిక్ జామ్**

రేపు (ఫిబ్రవరి 12) మాఘ పూర్ణిమ అమృత స్నానం కోసం కావున మహాకుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. ప్రయాగ్‌రాజ్ చుట్టుపట్ల 300 కి.మీ మేర వాహనాల నిలిచిపోవడమే ఇందుకు సాక్ష్యం. జాతర జరిగే ప్రాంతంలో భక్తులు నిమిషాల్లో నడవగలిగే దూరాన్ని చేరుకునేందుకు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి. మౌని అమావాస్య నాడు జరిగినట్లుగా తొక్కిసలాట ఏర్పడకుండా భక్తుల రద్దీ నియంత్రణకు ఈ సారి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది యూపీ ప్రభుత్వం. నో వెహికల్ జోన్ రూల్ సహా వీఐపీ పాసులను రద్దు చేస్తూ నిబంధనలు తీసుకొచ్చింది.

**ఈ సమయాల్లో నో పార్కింగ్ రూల్.. వీవీఐపీ పాసులు రద్దు..**

జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళాను ఇప్పటి వరకూ 40 కోట్లకు మందికి పైగా భక్తులు సందర్శించారు. ఫిబ్రవరి 26 కుంభమేళాలో ఆఖరిరోజు. రేపటి నుంచి




నియమిత ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ అందుబాటులో ఉంటుంది. మహా కుంభమేళాకు 11 జిల్లాల నుంచి వచ్చే వాహనాల కోసం రూట్ ప్లాన్ విడుదల చేసింది ప్రభుత్వం. 36 పార్కింగ్ స్థలాలలో మాత్రమే వాహనాలను పార్క్ చేయగలరు. సోమవారం రాత్రి 8 గంటల నుంచే మహాకుంభమేళా ప్రాంతంలో పరిపాలనా/వైద్య వాహనాలు మినహా అన్ని రకాల వాహనాలను నిషేధించారు. ఫిబ్రవరి 13 గురువారం ఉదయం 8 గంటల వరకు ఈ నిబంధన అమలవుతుంది. భక్తులు సజావుగా స్నానం చేయడానికి వీలుగా ఫిబ్రవరి 11 ఉదయం 4 గంటల నుంచే మొత్తం మేళా ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్'గా ప్రకటించారు. అత్యవసర సేవలకే అనుమతి ఉంటుంది. అయితే, ఫిబ్రవరి 11న సాయంత్రం 5 గంటల తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో 'నో వెహికల్ జోన్' అమలు చేయరు. మహా కుంభ స్నానానికి బయటి నుంచి వచ్చే భక్తులు వాహనాలను ఫిబ్రవరి 11న ఉదయం 4 గంటల తర్వాత సంబంధిత పార్కింగ్ స్థలాల్లోనే పార్క్ చేయాలి. అవసరమైన, అత్యవసర సేవల వాహనాలకు మినహాయింపు ఉంటుంది. ఫిబ్రవరి 12న మేళా ప్రాంతం నుంచి భక్తులను సజావుగా తరలించే వరకూ అడ్వైజరీలో పేర్కొన్న ట్రాఫిక్ రూల్స్ అమల్లో ఉంటాయి. ప్రయాగ్‌రాజ్, మేళా ప్రాంతంలో వాహనాల ప్రవేశం, నిష్క్రమణపై ఉన్న ఈ ఆంక్షలు 'కల్పవాసి' వాహనాలకు కూడా వర్తిస్తాయి.

## జేఈఈ మెయిన్ తొలి సెషన్ ఫలితాలు విడుదల..
# 14 మంది విద్యార్థులకు 100 పర్సంటేజ్

**ఢిల్లీ :** ఐఐటీ, జేఈఈ లాంటి కఠినతరమైన పరీక్షల్లో విద్యార్థులు సరికొత్త రికార్డులు సృష్టించారు. కొద్ది సేపటి క్రితం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన జేఈఈ మెయిన్ 2025 సెషన్ వన్ ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 14 మంది విద్యార్థులు 100 పర్సంటేజ్ సాధించారు. వారిలో ఐదుగురు రాజస్థాన్ విద్యార్థులు కాగా తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సాయి మనోఘ్న గుత్తికొండ విద్యార్థిని 100శాతం ఉత్తీర్ణతతో టాపర్‌గా నిలిచారు. ప్రతిష్ఠాత్మక ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇతర టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్లలో బీటెక్ చేసేందుకు, అదే విధంగా ఐఐటీల్లో బీటెక్‌లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ-అడ్వాన్స్‌డ్‌కు అర్హత పరీక్షగా ఎన్‌టీఏ ఏటా రెండుసార్లు జేఈఈ-మెయిన్ పరీక్షలు నిర్వహిస్తోంది. మొదటి దఫా పరీక్షకు జాతీయ స్థాయిలో 13.8 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో దాదాపు 2 లక్షల మంది తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉంటారని అంచనా.

**300 మార్కులకు పరీక్ష**

మూడు సబ్జెక్టులలో 300 మార్కులకు పరీక్ష నిర్వహించారు. మ్యాథమెటిక్స్ నుంచి 25, ఫిజిక్స్ నుంచి 25, కెమిస్ట్రీ నుంచి 25 ప్రశ్నలు చొప్పున మొత్తం 75 ప్రశ్నలతో ఒక్కో ప్రశ్నకు 4 మార్కుల చొప్పున పరీక్ష నిర్వహించారు. కాగా ప్రశ్నల క్లిష్టత స్థాయి ఓ మోస్తరుగా ఉందని, ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలు, గత ప్రశ్న పత్రాలు సాధన చేసిన వారికి కొంత మేలు కలిగించేదిగా ఉందని సబ్జెక్ట్ నిపుణులు చెబుతున్నారు. రెండు సెషన్లలోనూ మ్యాథమెటిక్స్ విభాగం ఓ మోస్తరు క్లిష్టతతో ఉన్నప్పటికీ.. ప్రశ్నలు సుదీర్ఘంగా ఉండడంతో కొందరు విద్యార్థులకు జవాబులిచ్చేందుకు సమయం సరిపోలేదు. ఫిజిక్స్ విభాగం ప్రశ్నలు సులభంగా, కెమిస్ట్రీలో కొన్ని సులభంగా, కొన్ని ఓ మోస్తరు క్లిష్టతతో ఉన్నాయి. ఫిజిక్స్, కెమిస్ట్రీలలో 50 శాతం ప్రశ్నలు చాలా సులభంగా ఉండడం విద్యార్థులకు ఉపశమనం కలిగించింది. ఈ రెండు విభాగాల ప్రశ్నలకు అభ్యర్థులు 45 నిమిషాల చొప్పున సమయంలో జవాబులు ఇవ్వగలిగారు. అయితే మిగతా గంటన్నర సమయంలో మ్యాథమెటిక్స్‌లో 15 నుంచి 20 ప్రశ్నలకు మాత్రమే సమాధానం ఇవ్వగలిగినట్లు పలువురు విద్యార్థులు తెలిపారు. ప్రశ్నలు చాలా సుదీర్ఘంగా ఉండడమే ఇందుకు కారణంగా సబ్జెక్ట్ నిపుణులు చెబుతున్నారు.



ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచే కెమిస్ట్రీ ప్రశ్నలు.

తొలిరోజు రెండు సెషన్లలోనూ ప్రశ్నలు జేఈఈ%-%మెయిన్ గత ప్రశ్నపత్రాల నుంచే ఎక్కువగా అడిగారు. ముఖ్యంగా 2021, 2022 ప్రశ్నలకు సరిపోలే విధంగా చాలా ప్రశ్నలు ఉన్నట్లు నిపుణులు తెలిపారు. ఇక కెమిస్ట్రీలో అధిక శాతం ప్రశ్నలు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచే.. డైరెక్ట్ కొశ్చన్స్‌గా అడగడంతో ప్రాక్టీస్ చేసిన వారికి ఎక్కువ మార్కులు వచ్చే అవకాశం ఉంది. ఫిజికల్ కెమిస్ట్రీ నుంచి 35 శాతం, ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి 35 శాతం, ఇన్%-%ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి 30 శాతం ప్రశ్నలున్నాయి. కెమికల్ బాండింగ్, బయో మాలిక్యూల్స్, మోల్ కాన్సెప్ట్, కాటలిస్ట్స్, వేవ్ లెంగ్త్, ఎస్ఎంఆర్, పొటెన్షియల్ మీటర్, కెమికల్ ఈక్వేషన్ ఎనర్జీ, రేడియో యాక్టివ్ డికే, ఆర్గానిక్ కెమిస్ట్రీ (3 ప్రశ్నలు), కో ఆర్డినేట్ కాంపౌండ్, ఆక్సిడేషన్ స్టేట్‌ల నుంచి ప్రశ్నలు వచ్చాయి.

**ఫిజిక్స్, మ్యాథ్స్‌లో ఇలా..**

ఫిజిక్స్‌లో థర్మోడైనమిక్స్, ప్రొజెక్టైల్ మోషన్, ఎలక్ట్రిక్ సర్క్యూట్, డయోడ్స్, ఈఎం వేవ్స్, మోడ్రన్ ఫిజిక్స్, రే ఆప్టిక్స్, సెమీ కండక్టర్స్, హీట్ ట్రాన్స్‌ఫర్, ఏసీ సర్క్యూట్, డైమెన్షనల్ ఫార్ములా, ఫోర్స్, మూమెంట్ ఆఫ్ ఇనెర్షియా ఆఫ్ స్ఫియర్ నుంచి ప్రశ్నలు అడిగారు. మ్యాథ్స్‌లో స్టాటిస్టిక్స్, ప్రాబబిలిటీ, సింపుల్ ప్రాబ్లమ్, వెక్టార్, 3డి జామెట్రీ, షార్టెస్ట్ డిస్టెన్స్ ప్రాబ్లమ్, మాట్రిసెస్, డిటర్మినెంట్స్, బయనామియల్ థీమర్, ట్రిగ్నోమెట్రీ, క్వాడ్రాట్రిక్ ప్రొడక్ట్ ఆఫ్ ఆల్ సొల్యూషన్స్, సిరీస్, పారాబోలా, ఏరియా ఆఫ్ సర్కిల్, పెర్ముటేషన్, హైపర్ బోలా, డిఫరెన్షియల్ ఈక్వేషన్, సర్కిల్ ఇంటర్‌సెక్టింగ్ ప్రాబ్లమ్స్ అడిగారు.

**అడ్వాన్స్‌డ్‌కు కటాఫ్ అంచనా ఇలా..**

జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు కటాఫ్ అంచనాలను పరిగణనలోకి తీసుకుంటే.. జనరల్ కేటగిరీలో 91%-%92 మార్కులు, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 79%-%80, ఓబీసీ కేటగిరీలో 77%-%78, ఎస్సీ కేటగిరీలో 56%-%58, ఎస్‌టీ కేటగిరీలో 42%-%44 మార్కులు కటాఫ్‌గా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు

### ఈవీఎంల్లో డేటాను డిలీట్ చేయవద్దు



**న్యూఢిల్లీ:** ఎన్నికల ప్రక్రియ ముగిసి ఫలితాలు వచ్చిన తర్వాత ఈవీఎంల్లో నిక్షిప్తమై ఉన్న డేటాను డిలీట్ చేయవద్దని ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈవీఎంల్లో నిక్షిప్తమైన డేటాపై అనుమానాలు వ్యక్తం చేస్తూ హరియాణా రాష్ట్ర అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్, కాంగ్రెస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. డేటా డిలీట్ చేసే ప్రక్రియనుబ చేపట్టవద్దని ఎన్నికల కమిషన్‌కు ఆదేశించింది. ఎన్నికల పూర్తియిన తర్వాత ఈవీఎంలకు సంబంధించి ఎలాంటి నిర్ణీత ప్రమాణాలు పాటిస్తున్నారో చెప్పాలని ఈసీకి స్పష్టం చేసింది. 'ఓట్లు కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిపోయిందని భావించి ఈవీఎంల్లో ఉన్న డేటా తొలగించకండి. ఏవిధమైన డేటాను ఈవీఎంల నుంచి తొలగించవద్దు. అదే సమయంలో ఏ తరహా డేటాను అందులో రీలోడ్ చేయవద్దు' అని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల కమిషన్ అనేది డేటా అవసరమైన పక్షంలో కోర్టుకు సమర్పించాల్సి ఉండటంతో డేటా తొలిగించే ప్రక్రియ జరిగితే దాని వల్ల సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశాలు ఉన్నాయని గ్రహించాలని పేర్కొంది. ఒకవేళ ఓటమి పాలైన అభ్యర్థి వివరణ కోరిన పక్షంలో ఈవీఎంల్లో ఎటువంటి ట్యాంపరింగ్ జరగలేదనే విషయాన్ని ఒక ఇంజనీర్ సాయంతో ధృవీకరించాల్సి ఉంటుందన్నారు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా. అదే సమయంలో ఈవీఎంల్లోని మైక్రో కంట్రోలర్, మెమొరీల్లో ఉన్న డేటాను తొలగించే ముందు ఏ విధానం అమలు చేస్తున్నారో 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ పిటిషన్‌ట్కు విచారణను మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది సుప్రీంకోర్టు.

### జమ్మూకశ్మీర్‌లో ఐఈడీ పేలుడు..
### ఇద్దరు సైనికుల మృతి



ఇంటర్నెట్ డెస్క్: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు అమర్చిన ఐఈడీ బాంబు పేలడంతో ఇద్దరు సైనికులు మృతి చెందగా మరో సైనికుడు గాయాలపాలయ్యారు. అఖనూర్ సెక్టర్‌లో మంగళవారం సైనికదళాలు సరిహద్దు వెంబడి గస్తీ నిర్వహిస్తుండగా మధ్యాహ్నం 3.30 సమయంలో ఈ బాంబు పేలినట్టు ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపింది. పేలుడుతో తీవ్ర గాయాల పాలైన సైనికులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ఓ కెప్టెన్, మరో సైనికుడు చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో సైనికుడిని చికిత్స నిమిత్తం గగన మార్గంలో ఆర్మీ ఆసుపత్రికి తరలించామని, అతడికి ప్రాణాపాయం తప్పిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరో వైపు ఘటన తరువాత సైన్యం ఆ ప్రాంతంలో అదనపు దళాలను మోహరించింది. ఎల్‌ఓసీ వెంబడి తనిఖీలను ముమ్మరం చేసింది. పేలుడు ఘటన గురించి జమ్మూలోని వైట్ నైట్ కోర్ యూనిట్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సైనికులకు వందనాలు అర్పిస్తున్నామని పేర్కొంది. కాగా, రెండు రోజుల క్రితం ఖేరీ సెక్టర్‌లో ఎల్‌ఓసీ వెంబడి ఉన్న అటవీ ప్రాంతంలో దాగున్న ఉగ్రవాదులు ఆర్మీ గస్తీ దళంపై కాల్పులకు తెగబడ్డారు. సరిహద్దు దాటి దేశంలోకి అక్రమంగా చొరబడేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో ఆర్మీ ఎదురుపడటంతో వారు కాల్పులకు దిగారు. దీంతో, భారత సైనికులు కూడా ఎదురు దాడి చేశారు. ఆ తరువాత చొరబాట్లు నిలవరించే చర్యలను సైన్యం మరింత కట్టుదిట్టం చేసింది. గస్తీని తీవ్రతరం చేసింది.

### పంజాబ్ సీఎంను మార్చేయబోతున్నారా?



**న్యూఢిల్లీ:** ఢిల్లీ ఫలితం నేపథ్యంలో.. పొరుగున్న ఉన్న పంజాబ్ ముఖ్యమంత్రిని అక్కడి అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ మార్చేయబోతోందంటూ ప్రచారం నడుస్తోంది. ప్రస్తుత సీఎం భగవంత్ మాన్ విషయంలో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద కేజ్రీవాల్ అసంతృప్తిగా ఉన్నారని, హామీల అమలులో మాన్ ఘోరంగా విఫలమయ్యారని, త్వరలో ఆయన్ని తప్పించి సమర్థుడిని ఎంపిక చేయబోతున్నారన్నది ఆ ప్రచార సారాంశం. దీనిపై పంజాబ్ సీఎం మాన్ స్పందించారు. ఢిల్లీలో ఇవాళ పంజాబ్ ఆప్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, ఇతర ముఖ్యనేతలు హాజరయ్యారు. ఆ మీటింగ్ తర్వాత.. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యే(నూతన) మజిందర్ సింగ్ సిర్సా చేసిన కామెంట్ల గురించి మాన్‌కు మీడియా నుంచి ప్రశ్నెదురైంది. దానికి ఆయన గట్టిగా నవ్వారు. వాళ్లను అలా మాట్లాడనివ్వండి అని మీడియాతో చెప్పారు. పంజాబ్ ఆప్‌లో ఎలాంటి మార్పు ఉండబోదు. ఢిల్లీ ఫలితాల తర్వాత పంజాబ్ యూనిట్ మా పార్టీ కన్వీనర్‌ను కలవాలనుకుంది. అందుకే వచ్చాం. ఇవాల్టి మీటింగ్‌లో అలాంటి అంశం కూడా ఏదీ చర్చకు రాలేదు. పంజాబ్‌లో మా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది. ప్రత్యర్థులు ఎన్ని రకాల ప్రచారాలు చేసినా.. మాకొచ్చిన నష్టమేమీ లేదు అని అన్నారాయన. అదే సమయంలో.. తనతో ఇరవై మంది పంజాబ్ ఆప్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్ బజ్వా చేసిన వ్యాఖ్యలపైనా మాన్ స్పందించారు. "ఆయన గత మూడేళ్లుగా ఆ మాటే చెబుతూ వస్తున్నారు. ఆ లెక్కలో ఎలాంటి మార్పు రావడం లేదు. ఒకసారి మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో.. ఆ పార్టీ ఎన్ని సీట్లు నెగ్గిందో ఆయన్ని లెక్కించుకోమనండి" అంటూ ఎద్దేశా చేశారాయన. అలాగే.. ఎన్నికల హామీలను పంజాబ్ ఆప్ ప్రభుత్వం విస్మరిస్తోందన్న విమర్శలపైనా మాన్ స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లో హామీలను అమలు చేసి తీరతామని ఉద్ఘాటించారాయన. ఇదిలా ఉంటే.. 117 మంది సభ్యులున్న పంజాబ్ అసెంబ్లీలో 93 మంది ఆప్ సభ్యులు ఉండగా, 16 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు.

# ఏపీ ప్రయోజనాలను టీడీపీ వదిలేసింది

**న్యూఢిల్లీ:** పోలవరం ఏపీకి జీవనాడి అని,పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల స్టోరేజ్ కెపాసిటీ తగ్గిపోతుందని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఎంపీలు మిథున్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్, గురుమూర్తి, గొల్ల బాబూరావు, మేడ రఘునాథ్‌రెడ్డితో కలిసి వైవీ సుబ్బారెడ్డి మంగళవారం(ఫిబ్రవరి11) మీడియాతో మాట్లాడారు. '150 టీఎంసీల సామర్థ్యం 115 టీఎంసీలకు పడిపోతుంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపైన దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు. ఉద్యోగస్తులందరికీ వెంటనే జీతాలు చెల్లించాలి. స్టీల్ ప్లాంట్‌కు ప్లాంటుకు అవసరమైన గనులు కేటాయించాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం? లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి. రాష్ట్ర ప్రయోజనాలపై టీడీపీ ఎంపీలు మాట్లాడాలి. వ్యక్తిగతంగా మా పైన, మా పార్టీ అధ్యక్షుడిపైన మాట్లాడడం మానుకోవాలి. మిర్చి రైతులకు మద్దతు ధర లేకుండా పోయింది. మిర్చి రైతులు నానా కష్టాలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదు. వైఎస్ జగన్ హయాంలో మేము మార్కెట్ జోక్యం ద్వారా రైతులను ఆదుకున్నాం'అని వైవీసుబ్బారెడ్డి తెలిపారు.

ఎత్తు తగ్గిస్తే బనకచర్లకు నీళ్లు సాధ్యం కాదు: మిథున్‌రెడ్డి

పోలవరం ప్రాజెక్టుకు రూ. 60 వేల కోట్ల ఖర్చు అవుతుంది కానీ కేవలం రూ. 30,000 కోట్లతో ముగించాలని చూస్తున్నారు

పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల బనకచర్లకు నీళ్లు తరలించడం సాధ్యం కాదు

ఏపీ విభజన చట్టం ప్రకారం పోలవరం 45 మీటర్ల ఎత్తు ఉండాలి

రాష్ట్రం నష్టపోతుంటే, టీడీపీ ఎంపీలు చూస్తూ కూర్చుంటున్నారు

రాష్ట్రంలో మెడికల్ సీట్లను సరెండర్ చేసేలా చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తోంది

వ్యక్తిగత ఆరోపణలకు పార్లమెంటును వేదికగా మార్చుకోవద్దు

**సీఎం రమేష్‌పై మిథున్‌రెడ్డి ఫైర్**

మద్యం విషయంలో తనపై సీఎం రమేష్ చేసిన ఆరోపణల్లో నిజం లేదని వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి మంగళవారం (ఫిబ్రవరి11) లోక్‌సభలో అన్నారు. సీఎం రమేష్‌కు కాంట్రాక్టులు కావాలంటే చంద్రబాబు దగ్గరికి వెళ్లి మాట్లాడుకోవాలని చురకంటించారు. మార్గదర్శి కుంభకోణాన్ని బయటపెట్టినందుకే తమపై సీఎం రమేష్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మార్గదర్శి కుంభకోణం అతిపెద్ద స్కామ్ అని, ఈ స్కామ్‌పై విచారణ జరగాల్సిందేనని మిథున్‌రెడ్డి డిమాండ్ చేశారు.



**ఏపీపై కేంద్రం చిన్నచూపు: పిల్లి సుభాష్‌చంద్రబోస్**

బీహార్‌కు ఇచ్చిన ప్రాధాన్యత ఏపీక ఇవ్వడం లేదు

టీడీపీ ఎంపీలు రాజకీయ ద్వేషంతో చేసే వ్యక్తిగత విమర్శల వల్ల ఉపయోగం లేదు

పార్లమెంటును రాష్ట్ర ప్రయోజనాల కాపాడేందుకు సద్వినియోగం చేసుకోవాలి

టీడీపీ ఎంపీలు పార్లమెంటును దుర్వినియోగం చేస్తున్నారు

మేము మాట్లాడుతుంటే అడ్డుకోవడం మంచి సంప్రదాయం కాదు

పోలవరం ఎత్తు తగ్గింపు రైల్వే జోను ఇతర అంశాలపై ఐక్యంగా పోరాడుదాం

ఏపీలో వ్యవసాయం సంక్షోభంలో పడింది

రైతులను ఆదుకోవాలని మేము అడుగుతుంటే టీడీపీ వారు సభలో అడ్డుకుంటున్నారు

రైతులను గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ఆదుకుంది

ఏపీకి ప్రత్యేక హోదాపై చంద్రబాబు రాజీ పడ్డారు: వైఎస్ అవినాష్‌రెడ్డి

విభజన సమయంలో ఏపీకి ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయించడం చంద్రబాబు రాజీ పడ్డారు

25 వేలకోట్ల అప్పు కోసం ప్రత్యేక హోదాను వదిలేశారు

పోలవరం ఎత్తును కుదిస్తే రాష్ట్ర ప్రభుత్వం దానికి అంగీకరించింది

రూ. 57 వేలకోట్లకుగాను 30 వేలకోట్ల రూపాయలకు పోలవరాన్ని పరిమితం చేశారు

27 వేల కోట్ల గ్రాంట్ వదిలేశారు ఫలితంగా అమరావతికి 15000 కోట్ల అప్పు సాధించారు

పోలవరం ఎత్తును, కెపాసిటీ తగ్గించి రాష్ట్రాన్ని చంద్రబాబు మోసం చేస్తున్నారు

16 మంది ఎంపీల మద్దతు కేంద్ర ప్రభుత్వాన్ని నిలబెడుతున్న చంద్రబాబు, రాష్ట్ర ప్రయోజనాలను ఎందుకు కాపాడడం లేదు

చంద్రబాబు రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నారు

మేము ఎవరిపైనా వ్యక్తిగత విమర్శలు చేయడం లేదు

కడపలో స్టీల్ ప్లాంట్ కోసం జిందాల్‌ను తీసుకొస్తే చంద్రబాబు తప్పుడు కేసులు పెట్టించారు

దాని ఫలితంగా ఆయన మహారాష్ట్రకు వెళ్లిపోయి మూడు వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారు

చంద్రబాబు చర్యల వల్ల యువత రైతులు నష్టపోయారు

9 నెలల్లో లక్ష కోట్లకు పైగా అప్పులు చేశారు ఏ వ్యక్తిగత అవసరాల కోసం చంద్రబాబు రాజీపడుతున్నారు

కూటమి ప్రభుత్వం శిఖండి రాజకీయాలను మానుకోవాలి:గురుమూర్తి

తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో నాపై దాడికి పాల్పడ్డారు

ప్రజాస్వామ్యాన్ని నడిరోడ్డులో ఖూనీ చేశారూ

ఒక్కరే సభ్యులు ఉన్న టీడీపీ అప్రజాస్వామికంగా వ్యవహరించింది

పార్లమెంట్‌లో రాష్ట్రం పరువు తీయొద్దు

శిఖండి తరహా రాజకీయాలకు పాల్పడవద్దు

మాపై బురదజల్లే కార్యక్రమాలకు పాల్పడుతున్నారు

సంపద సృష్టిస్తానని హామీ ఇచ్చి అప్పులు చేస్తున్నారు:గొల్లబాబూరావు

సూపర్ సిక్స్ పేరుతో జనం చెవులలో ఊదరగొట్టారు

ఒక్క హామీ కూడా అమలు చేయక ప్రజలను మోసం చేస్తున్నారు

చంద్రబాబు వల్ల మోసపోయామని జనం అంటున్నారు

వైఎస్ జగన్ మాటిస్తే వెనక్కి పోరు

రాష్ట్ర ప్రయోజనాలపై మేము టీడీపీతో కలిసి వస్తాం

తమిళనాడు కర్ణాటక ఎంపీల తరహాలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి

ఏపీకి న్యాయం జరగాలనే మా పోరాటం: మేడ రఘునాథ్‌రెడ్డి

తిరుపతి ఐఐటీకి అదనపు నిధులు కావాలి

తిరుపతిని నూతన రైల్వే డివిజన్ చేయాలని సభలో కోరా

పార్లమెంటులో ఏపీ పరువు తీయొద్దు

సాధ్యమైనంత ఎక్కువగా ఏపీకి నిధులు వెళ్లేలా మేమే చొరవ తీసుకుంటున్నాం

వ్యక్తిగత విమర్శలుమాని, రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ ఎంపీలు పనిచేయాలి

## ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు

**ఢిల్లీ:** పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి అక్రమాలపై పార్లమెంట్‌లో ప్రస్తావించినట్లు టీడీపీ ఎంపీ సానా సతీష్ తెలిపారు. వారు చేసిన అటవీ భూముల అక్రమాలు, అక్రమ మైనింగ్, లిక్కర్ స్కాంకు సంబంధించిన అంశాలను పార్లమెంట్‌లో చెప్పానన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం 2 వేల కోట్లు అయితే ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరినట్లు తెలిపారు. విచారణలో అన్ని తెలుతాయని అన్నారు.

**స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు**

స్టీల్ ప్లాంట్ అంశంపై ఏనాడు వైసీపీ నేతలు మాట్లాడలేదని, 7 నెలల్లో రాష్టానికి ఎన్నో నిధులు తీసుకొచ్చామని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగడం లేదని స్టీల్ కేంద్ర మంత్రి స్పష్టం చేశారన్నారు. ఈ క్రమంలోనే పోలవరంపై వైసీపీకి ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం పోలవరం మొదటి ఫేస్‌లో 41 మీటర్ల నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**శిక్ష అనుభవించాల్సిందే**

వైసీపీ నేతలు కేసులు నుంచి తప్పించుకోవడం కోసం ఇవ్వన్నీ మాట్లాడుతున్నారని, వైసీపీ ఎంపీలు తమ వెంట నడవాల్సిన అవసరం లేదని సూచించారు. మిథున్ రెడ్డి, ఇతరులు నేరం రుజవైతే శిక్ష అనుభవించాల్సిందేనని, రాజకీయ కక్ష సాధింపుకు దిగితే ఇప్పటికే అరెస్టు అయ్యేవారని చెప్పుకొచ్చారు.

## తెలంగాణతో పోలిస్తే జీఎస్‌డీపీలో ఏపీ రూ. 87,000 కోట్ల లోటు

-మొదటిపేజీ తరువాయి

తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ-ఆఫీసు అమలుపై సమీక్షిస్తూ ఈ మాసాంతానికల్లా అన్ని శాఖలు ఈ-ఆఫీసుకు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రజల సమస్యలను ఓప్పిగ్గా వినాలని, వారితో దురుసుగా ప్రవర్తించ వద్దని, వారి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ వాటి తక్షణ పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి "స్వర్ణ ఆంధ్ర ఏ 2047" విజన్‌ను అనుసరించి 15% వృద్ధి రేటును సాధించడా నికి, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే లక్ష్యంగా ఎటు వంటి చర్యలు చేపట్టాలో మేథోమధనాన్ని తీవ్రతరం చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆదేశించా రన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జిఎస్‌డిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో 2025-26 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా రూపొందించాలని సూచించార న్నారు. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను రాబట్టే విధంగా మంత్రులు, కార్యదర్శులు కృషిచేయాలని సూచించారు. తెలంగాణతో పోలిస్తే జిఎస్‌డిపిలో రూ. 87,000 కోట్ల లోటు ఉందని, కొనుగోలు శక్తిని పెంచాలని పేర్కొన్నారన్నారు. జిఎస్‌డిపి లక్ష్యాలను చేరుకోవడానికి వ్యూహాత్మక విధానం అవసరమనే విషయాన్ని కార్యదర్శులు గుర్తించాలన్నారు. వాట్సాప్ సేవలను భవిష్యత్తులో అన్ని శాఖలు వినియోగించాలని, ఈ యాప్ ద్వారా ప్రజల అభిప్రాయా న్ని తెలుసుకోవాలని ముఖ్యమం త్రి ఆదేశించారన్నారు. వాయిస్-ఎనేబుల్డ్ సేవలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారని ఆయన తెలిపారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే.. కేసు నమోదు



-మొదటిపేజీ తరువాయి

అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు. గతంలో మద్యం సిండికేట్ చేసి విక్రయాలు జరిపింది వైఎస్ జగనేనని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. డిస్టలరీలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. బెల్ట్ షాపులనేవి లేవని చెప్పారు. ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. గత ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్లు అప్పు తెచ్చారని.. అందుకు సంబంధించిన ఇంకా రూ.13 వేల కోట్లు అప్పు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రతి నెల అప్పులు ఆటోమేటిక్‌గా చెల్లింపులు చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

# ఫైళ్ల పరిశీలనలో వేగం పెరగాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఇది ఎవరినో ఎత్తి చూపే ప్రయత్నం అయితే కాదని.. ఇది వ్యవస్థ మెరుగుపడాలనే తమ ఉద్దేశ్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం అమరావతిలోని సచివాలయంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు.

పేరుకు పోతున్న ఫైల్లు రెడ్ టేపీజం పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఫైళ్ల క్లియరెన్సులో మంత్రులు, అధికారులు వేగం పెరగాలని, ఆర్థికేతర ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదని, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మంత్రులు కార్యదర్శులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సు ప్రక్రియ వేగవంతం చేయాలని, వివిధ శాఖల్లో ఈ-ఆఫీసు ఫైళ్ల క్లియరెన్సు జరుగుతున్న క్రమం పై ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

పభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైళ్లు ఎక్కడికక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని




తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకు ఉంచుకుంటున్నారని, ఇది సరైన పద్దతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని, మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈవో దినేష్ కుమార్ వివరణ ఇచ్చారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. సంపద సృష్టించి పేదలకు పంచాలన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అది సాధ్యమవుతోందని ఆయన స్పష్టం చేశారు. గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుక బడిపోయామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. రేపటికి మన ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు అవుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు అంగీకరించలేదని.. అందుకే మనపై విశ్వాసం పెట్టుకొని భారీ మద్దతు ఇచ్చారన్నారు. అలాగే ఇప్పటికే ఏడు శ్వేత పత్రాలు ఇచ్చామని వివరించారు. అదే విధంగా స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని నిర్దేశించుకొన్నామన్నారు. 15 శాతం వృద్ధి రేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. అప్పులు సైతం తీర్చాలన్నారు. వనరులు అవేనని.. అధికారులు సైతం వాళ్లేనని.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత అవసరమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు.. మంత్రులతోపాటు ఉన్నతాధికారులక ఉద్బోద చేశారు.

## గ్రామ స్వరాజ్య స్థాపనకు చర్యలెన్నో తీసుకున్నాం



-మొదటిపేజీ తరువాయి

ఎప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారాయన. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు పేర్ని నాని, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మల్లాది విష్ణు, గడికోట శ్రీకాంత్ రెడ్డి, మజ్జి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ ఎంపీపీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మరకపూడి గాంధీ, కడప మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి.. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డూలో కాదు..
## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటల్లోనే ఉంది కల్తీ

తిరుపతి: తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంలో సిట్ జరిపిన అరెస్టులకు సంబంధించి రిమాండ్ రిపోర్టుల్లో ఎక్కడా లడ్డూలో కల్తీ నెయ్యి వాడినట్టు పేర్కొనలేదని టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. అయినా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సహా ఎల్లో మీడియా.. నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ నిర్ధారించినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి, ఇకనైనా తప్పుడు ప్రచారం ఆపకపోతే దేవదేవుని ఆగ్రహానికి గురవడం ఖాయమని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటలు, ఆలోచనల్లోనే కల్తీ కొవ్వు ఉందని.. లడ్డూకి వాడే నెయ్యిలో కల్తీ జరిగే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు.

**ఆ విషయం రిమాండ్ రిపోర్టులో లేదు:**

నిందితుల రిమాండ్ రిపోర్టులో నెయ్యి కల్తీ జరిగిందని సిట్ చెప్పలేదు. అయినా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సహా ఎల్లో మీడియాలో మాత్రం నెయ్యి కల్తీ జరిగిందని నిర్ధారణ జరిగిపోయినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బోలే బాబా డెయిరీ, వైష్ణవి డెయిరీ, ఏఆర్ డెయిరీ చేసిన తప్పులపై మాత్రమే సిట్ విచారణ జరిపి రిమాండ్ బాధ్యులను రిమాండ్‌కి తరలించింది. సుప్రీం కోర్టు నియమించిన సీబీఐ డైరెక్టర్ ఆధ్వర్యంలోని సిట్ బృందం ఎక్కడా నెయ్యి కల్తీపై మాట్లాడలేదు. టెండర్ల అవకతవకలపై మాత్రమే విచారణ జరుగుతోంది. దానికి సంబంధించే నలుగురిని అరెస్టు చేశారు.

**అయినా నిస్సిగ్గుగా దుష్ప్రచారం:**

కానీ, చంద్రబాబు మాత్రం వైఎస్సార్సీపీ మీద నిందలు మోపడానికి లడ్డూ తయారీ కోసం పంది కొవ్వును ఉపయోగించారని ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారం చేశాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలను కించపరిచారు. పవన్ కళ్యాణ్ మరింత ముందుకెళ్లి సనాతన ధర్మ పరిరక్షణ కోసం తానే ఆవిర్భవించినట్టు వేషం కట్టి బిల్డప్ ఇచ్చాడు. తిరుపతిలో పవన్ ముందుకు వెళ్లి పవానంద స్వామి వేషంలో సనాతనధర్మం కోసం నడుం బిగించాను అని, తిరుపతిలో లడ్డూను నీచులు అపవిత్రం చేశారు అని మాట్లాడారు. అయోధ్య ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కూడా కల్తీ నెయ్యితో తయారు చేసిన లడ్డూలే పంపారని డిప్యూటీ సీఎం పవనానంద స్వామి తీవ్రమైన నిరాధార ఆరోపణలు చేశారు..

## ప్రభుత్వానికి రుణ మంజూరు పత్రాలు అందజేసిన హడ్కో ప్రతినిధులు


**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హడ్కో) రుణం మంజూరు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన మంజూరు పత్రాలను ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబుకు హడ్కో ప్రతినిధులు అందజేశారు. మంగళవారం విజయవాడలోని సీఆర్‌డీఏ కార్యాలయంలో కమిషనర్ కన్నబాబుకు హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్(లా) ఎస్.ఎం. శ్రీనివాస్, జాయింట్ జనరల్ మేనేజర్(ప్రాజెక్ట్స్) కె. విజయ్ కుమార్ అందజేశారు. నేటి నుంచి నాలుగు మాసాలలో ఈ లోన్ అగ్రిమెంట్ వ్యవహారాలను పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా కమిషనర్ కన్నబాబును హడ్కో ప్రతినిధులు కోరారు. అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల రుణాన్ని హడ్కో అందజేస్తున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు గతంలో ముంబైలో నిర్వహించిన పాలకమండలి సమావేశంలో హడ్కో ఆమోదించిన విషయం విధితమే. కూటమి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనులు ఊపందుకొన్నాయి. అయితే రాజధాని నిర్మాణానికి రుణం కోసం హడ్కోను ప్రభుత్వం సంప్రదించింది. ఆ క్రమంలో హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్టితో మంత్రి నారాయణ గతేడాది అక్టోబర్‌లో సమావేశమై చర్చించారు. హడ్కో నుంచి రుణం విడుదలకు ఏపీ ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, నిధుల వినియోగం తీరు తెన్నులను మంత్రి నారాయణ హడ్కో సీఎండీకి సోదాహరణగా వివరించారు. అనంతరం రాజధాని నిర్మాణానికి నిధుల విడుదల చేయాలని ముంబైలో జరిగిన హడ్కో సమావేశంలో నిర్ణయించారు. దీంతో రుణాల మంజూరు పత్రాలను సీఆర్‌డీఏ కమిషనర్‌కు హడ్కో ప్రతినిధులు అందజేశారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చారు. ఏపీకి మూడు రాజధానులంటూ ఆయన అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. దీంతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఆందోళనకు దిగారు. నాటి నుంచి 2024 అసెంబ్లీ నాటి వరకు ఈ ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు ప్రతిపక్ష నేతగా ఇదే వైఎస్ జగన్ రాజధాని అమరావతికి అసెంబ్లీ సాక్షిగా మద్దతు ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చి మాట మార్చి మడం తిప్పడంతో.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే ఓటర్లు కట్టబెట్టారు. ఇక చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని సహాయ సహకారాలు కోరింది.

## సంపాదకీయం

# పేదల్ని కొట్టే బడ్జెట్

ఈనెల 1న కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి 2025-26 సంవత్సరానికిగాను రూ.50,65,345 లక్షల కోట్లతో పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు.గంటా పదిహేను నిమిషాల సాగిన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖా మంత్రి నాలుగుసార్లకు పైగా బీహార్ రాష్ట్రానికి సంబంధించిన కేటాయింపుల గురించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మాట లేకపోగా, కేటాయింపులూ అరకొరే. వివిధ శాఖలకు కేటాయింపులు రూ.లక్షల కోట్లల్లో ప్రవేశపెట్టబడినా, వాస్తవ ఖర్చులు 26శాతం నుండి 46 శాతం వరకే. అధిక ధరలతో ప్రజల జీవనవ్యయం పెరిగిపోతూ ఉండగా, వీటిని తగ్గించడానికి ఏ రకమైన చర్యలు లేవు. వ్యవసాయ రంగానికి సంబంధించిన కేటాయింపులు రైతుల అవసరాలకు తగ్గట్టుగా లేకపోగా, ఎరువుల ధరల సబ్సిడీలను తగ్గించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరల గురించి రైతులు నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలు లేకపోవడం విచారకరం. ఇదిలా ఉంటే దేశ అప్పు రూ.181లక్షల కోట్లకు చేరింది. ఇంకా విదేశీ రుణాలు మరో రూ.6లక్షల కోట్ల వరకు ఉంటాయి. ఈ బడ్జెట్‌లో రూ.12,76,338 లక్షల కోట్లు తీసుకున్న అప్పులకు వడ్డీ చెల్లింపులకే కేటాయించారు. ఇది సుమారు మూడు,నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌తో సమానంగా ఉంటుంది! అంటే, వడ్డీలకే ఇంత బడ్జెట్‌ను కేటాయింస్తే అసలు చెల్లించడానికి ఎన్ని దశాబ్దాలు కావాలి? ఇదంతా ఎక్కడినుంచి తెస్తారు? దేశ ప్రజలపై భారాలు వేసే కదా! ఇది పౌర సమాజం ఆలోచించాలి. ప్రజల కనీస అవసరాలైన ఇండ్లు, విద్య, వైద్యం విషయంలో ప్రయివేటు రంగానికి పెద్దపీట వేస్తూ తీసుకుంటున్న చర్యలు ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. పన్నుల భారాలు ప్రజల జీవితాలకు గుదిబండలా మారాయి. జీఎస్టీ ప్రవేశపెట్టినప్పుడు నెలకు రూ. 60వేల కోట్లుగా ఉన్న పన్నులు, గత నెల రూ.1,92,000 కోట్లకు చేరుకున్నాయి. కనపడిన ప్రతి వస్తువుపై జీఎస్టీ పేరుతో పన్నులు విధించడం బ్రిటీష్ కాలంనాటి పన్నుల విధానాన్ని గుర్తుకు తెస్తున్నాయి. ఆనాడు మహిళలు రవికలు వేసుకోవాలన్నా పన్ను, అడవిలో కట్టెలు కొట్టుకోవాలన్నా పన్ను, ఉప్పుపై పన్ను, ఈ విధంగా కనపడిన ప్రతిదానిపై పన్నులు విధిస్తే, ఆ రోజు ప్రజలు పన్నుల భారాలకు వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడి, విజయాలు సాధించుకుని బ్రిటీష్ ప్రభుత్వాన్ని దేశం నుండి వెళ్లగొట్టిన చరిత్ర భారతీయులది. నేడు పసి పిల్లలు తాగే పాల ప్యాకెట్లపై ప్రాథమిక దశలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల పెన్సిల్, రబ్బర్‌పై కూడా పన్నులు వేస్తూ అనాగరికంగా ప్రవర్తిస్తున్న పరిస్థితి నేడు ఉన్నది. లక్షలాదిగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసే విషయం ఆలోచించకుండా, నిరుద్యోగులు ఉద్యోగాలకై చేసే దరఖాస్తులపై కూడా పన్నులు విధించడం దారుణం. గత పదేండ్లలో ఐదు కోట్లకు పైగా పేదలకు గృహాలు నిర్మించి ఇచ్చినట్లుగా చెపుతున్న కేంద్రం రాబోయే రోజుల్లో మరో కోటికి పైగా గృహాలను నిర్మిస్తామని తెలియజేసింది. కానీ వాస్తవంలో పేద ప్రజల ఇండ్ల నిర్మాణానికి ప్రతి గృహానికి కేంద్రం తరపున పట్టణాల్లో రూ.లక్షా 50వేలు, గ్రామాల్లో రూ.75వేలు మాత్రమే కేటాయిస్తున్నది. మిగతా ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తున్నాయి. కానీ మధ్య తరగతి స్వంతంగా ఇల్లు నిర్మించుకోవాలంటే సిమెంట్‌పై 28 శాతం, ఇనుముపై 18 శాతం, ఇంటికి సంబంధించిన పింగాణి సామాగ్రి, ఇతర వస్తువులపై 18 శాతం జీఎస్టీ రూపేణా వసూలు చేస్తున్నది. అపార్ట్ మెంట్లల్లో ఫ్లాట్ కొనుక్కోవాలన్నా రిజిస్ట్రేషన్ సందర్భంగా జీఎస్టీ వసూళ్లు చేస్తున్నది. ఇది మధ్య తరగతి స్వంత ఇండ్ల కలను నీరుగార్చేదిగా ఉన్నది. సినిమా హాల్లో చిన్నపిల్లలు, పెద్దలు విరామ సమయంలో ఇష్టంగా తినే పాప్‌కార్న్‌పై మూడు రకాల జీఎస్టీలను విధించడం ఈ మధ్యనే చూసాము. కార్మికులు తమ నిజ వేతనాలు కోల్పోతూ, పిల్లల విద్య, వైద్యం, ఇతర ఖర్చులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతూ జీవితాలు దుర్భరంగా గడుపుతున్న పరిస్థితులు నేడు నెలకొన్నాయి. వారు తమ వేతనాలు నెలకు కనీసంగా రూ.26వేలు చేయాలని చేస్తున్న డిమాండ్లు పరిష్క రించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పట్టణ ప్రాంతాల అభివృద్ధి పేరుతో 500లకు పైగా స్మార్ట్ సిటీలు, 100కు పైగా అమృత్ సిటీలను ప్రకటించి వాటి అభివృద్ధి కోసం బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు ఏమీ చేయలేదు. గతేడాది పట్టణాభివృద్ధికి రూ.82,577 కోట్లు ప్రక టించగా, ఈ ఏడాది అతి కొద్ది మొత్తం పెంచి రూ.96,777 కోట్లు కేటాయించారు. పట్టణాల్లో ప్రజల ప్రాథమిక అవసరాలైనా నీరు, డ్రైయినేజీ, విద్యుత్, రోడ్లు, గృహ అవసరాలకు కేటాయించిన మొత్తాలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రజా రవాణా విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనపర్చకపోగా విమానాశ్రయాల నిర్మాణాలపై కేంద్రీకరిస్తున్నట్లుగా తెలియజేశారు. పట్టణాభివృద్ధికి కేటాయించిన మొత్తాలు జీడీపీలో 0.3 శాతం మాత్రంగానే ఉన్నాయి. ఈ బడ్జెట్ అంతా కూడా పేదల్ని కొట్టి, పెద్దలకు పెట్టే బడ్జెట్‌లాగే ఉంది. ఇది ఏమాత్రం ప్రజల బతుకుల్ని మార్చదు, కొనుగోలుశక్తిని అంతకన్నా పెంచదు. అందుకే బడ్జెట్‌ను వెంటనే సవరించాలి. ప్రజోపయోగ కార్యక్రమాలపై కేంద్రీకరణ జరగాలి. కార్పొరేట్ రంగానికి ఇస్తున్న రాయితీలను తగ్గించి, వారి ఆదాయాలపై నాలుగు శాతం పన్నును విధించాలి. ఈ అసంబద్ధ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన మహా ధర్నాలో కార్మికులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, పెన్షనర్లు, వృత్తిదారులు, ఇతర కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలి.

# కొనసాగుతున్న విశాఖ ఉద్యమం




విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెర లేచి నాలుగేళ్లు అయింది. విశాఖ పట్టణంలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం.... ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి. అమృత రావు, ప్రత్తి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొ న్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32 మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అంటూ తెన్నేటి విశ్వనాథం నడిపిన ఉద్యమ ఫలితంగా, నాటి దేశ ప్రధాని ఇందిరా గాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్ప నున్నట్లు పార్లమెంటులో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000 ఎకరాలను 1970లో దానం చేసారు. 1970 జూన్ లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదల య్యాయి. 1971 జనవరి 20న ఇందిరా గాంధీ చేత కర్మాగారం యొక్క శంకు స్థాపన కార్యక్రమం జరిగింది. 26 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10వేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమి నిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977 లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చు కున్నారు. రూ.3897.28 కోట్ల అంచనా తో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవ డానికి 20 ఏళ్లు పట్టింది. పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సీఎం బ్రహ్మానంద రెడ్డి కృషికి 1980లో ఇందిరా గాంధీ చొరవ తోడై, ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుంజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. వైజాగ్ స్టీల్ గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశం లోని అత్యాధునిక మైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీ దారు. ఇది, విశాఖ పట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియ ట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించ బడింది. 1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయ్యింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభ మైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ.9 వేల కోట్లకు చేరుకుంది. 1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహా రావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటి సారిగా రూ.50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేక పోవడంతో ఇతర సంస్థలపై ఆధార పడటంతో 1998-2000 సంవత్సరంలో ఖాయిలా పరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం యొక్క ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80% జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా దేశాలకు చేయ బడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారత దేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6 ఎం. టి గా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3ఎం. టి కి పెంచే రూ. 8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి పాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం, భారత దేశం, ఆసియా మైనర్ లలోనే అతి పెద్దది. సంవత్సరానికి 21 మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ముడి పదార్థాల కొరత, కొవిడ్ 19 మహమ్మారి, మార్కెట్ తిరోగ మన కారణాల వల్ల 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంకు తగ్గింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేక పోవడం వల్ల ఏటా విశాఖ స్టీల్ సుమారు మూడు వేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చు చేస్తున్నది. టాటా స్టీల్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు... స్వీయ ముడి సరుకు సమకూర్పు లేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణ లో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడి బొగ్గు సరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధార పడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవు తున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణ త్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు సంస్థ నేడు ప్రైవేటు పరం కావడాన్ని ప్రజలు జీర్ణించు కోలేక పోతున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. "విశాఖ ఉక్కు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల హక్కు" అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్ ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్ఆర్సీపీ తో పాటు టీడీపీ, వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు), ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి), ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) లతో కూడిన ఉమ్మడి కార్యాచరణ కమిటీ (జెఎసి) పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు. విశాఖ స్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తునే ఉన్నారు.. నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిల పక్ష సమావేశాలు, కోటి సంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికీ ఉద్ధృతం అవుతున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం పైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని, ఫిబ్రవరి 12వ తేదీ నాటికి నాలుగేళ్ళు పూర్తి అయింది. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయం వాపసు తీసుకో వాలని, తీసుకునే వరకూ దీర్ఘకాలిక పోరాటం కొనసాగు తుందని ఆందోళన కారులు స్పష్టం చేస్తూ, ధృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

# గిరిజన జాతరకు తరగని ఆదరణ



దేశ మాతృగౌరవాన్ని కాపాడే సమున్నత ఆశయ సాధనకోసం జీవితాలను త్యాగం చేసిన సమ్మ క్క, సారలమ్మలను దైవాంశ సంభూ తులుగా ఎంచి, ఉత్తర తెలంగాణ జానపదులు తమ ఆరాధ్య దైవాలుగా కొలవడం సదాచారంగా మారింది. దాదాపు 900 సంవత్సరాల చారిత్రక నేపథ్యం కలిగిన వన దేవతల జాతర పూర్తిగా గిరిజన సాంప్రదాయంలోనే సాగుతుంది. అయితే గిరిజనులే కాక, గిరిజనే తరులు సైతం గద్దెలెక్కిన దేవతల ను కొలవడం వంశపారం పర్య ఆచరణగా కొనసాగుతున్నది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సమ్మక్క- సారలమ్మ మేడారం జాతర ప్రతి రెండేళ్ల కోసారి వైభవంగా జరుగుతుంది. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క -సారలమ్మల సంబంధిత జాతర వేడుకలు వరుసగా ఒక ఏడు పెద్ద, మరో ఏడు చిన్న జాతర ల కార్యక్రమాలు ప్రతిఏటా జరుగుతాయి. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ చిన్న జాతరలో అధిక సంఖ్యాకులయిన సాంప్రదాయ భక్తులు పాల్గొనడం వంశ పారంపర్య, సనాతన సంప్రదాయ ఆచరణ.లక్షలాది మందిని ఆకర్షించే మేడారంలో గురువులు లేదా స్వామీజీల లాంటి వారు, మహిమా న్వితులుగా భావించబడేవారు ఎవరూ ఉండరు. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద కేవలం ఒకనాడు నిరక్షరాస్యులుగా, నేడు ప్రాపంచిక విషయాలపై అవగాహన ఉన్నట్లు కనిపించే గిరిజన పూజారు లు మాత్రమే ఉంటారు. పరాధీనులు కావడానికి అంగీకరించక, తల ఒగ్గక, లక్ష్యం కోసం ఆత్మార్పణం గావించిన సమ్మక్క, సారలమ్మలను దైవాలకు ప్రతిరూపాలుగా భావించే గిరిజనులు, సంప్రదాయ అచారణాసక్తులు వన దేవతల జాతరకు శతాబ్దాలుగా శ్రమ కోర్చి పిల్లా పాపలతో తరలి వెళ్ళడం వెనక కోట్లాది మంది భక్తుల మొక్కవోని విశ్వాసం ఉంది. మొదటి సారి మేడారంలో సమ్మక్క, సారలమ్మను దర్శించుకునే వారు తప్పని సరిగా మరుసటి జాతరకు వస్తారని, దీనికి కారణం ఒక సారి దర్శనం చేసుకున్న వారికి కోరిన కోర్కెలు తీరడం, అటుంచి మానసి క ప్రశాంతత, తమలో ఏదో తెలియ ని కొత్త చైతన్యం రావడమేనని అనుభవజ్ఞులైన భక్తుల భావన. మేడారం జాతర గిరిజన సాంప్రదా యాలకు ప్రతీక. సంస్కృతి ప్రియు లకు నిజమైన పండుగ. సామూ హిక భాగస్వామ్యానికి వేదిక. పూన కాలతో ఊగి పోయే శివసత్తులు, సంప్రదాయ వంశపారంపర్య ఆచరణలో భాగంగా, జాతరకు ముందు నుండే ఏర్పాట్లలో నిమగ్నమై ఉండడం, ముందుగానే ఎన్ని అసౌకర్యాలున్నా గుడారాలు వేసుకొని వేచి ఉండడం, నిలువెత్తు బంగారం (బెల్లం)తో రావడం, జంపన్న వాగులో స్నానాలు, వాయిద్యాల విన్యాసాలు, నిరంతర జంతు బలులు, అమ్మవార్లకు మొక్కులు, కలగలిపి మేడారం జాతర గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దమై నిలుస్తున్నది. దేశ విదేశీ సందర్శకు లను, భక్తులను, యాత్రికులను, చారిత్రక పరిశోధకులను, ఫొటో గ్రాఫర్లను, జర్నలిస్టులను ఈ జాతర ఎంతగానో ఆకర్షిస్తున్నది. రుజువుకు అందనంత ప్రాచీన కాలం నుండి మేడారం జాతరకు ఎడ్లబండ్లపై రాకపోకలు ప్రధానంగా జరిగేవి. ఎడ్ల బండ్ల ద్వారా జంపన్న వాగులో నుండి మేడారం చేరుకోవా లనేది స్థానిక గిరిజనుల సాంప్రదా య ఆచరణ. అయితే, 1996 నుండి జంపన్న వాగుపై భక్తుల స్నానాలకు అనువుగా స్నాన ఘట్టాలు వాగు పొడవునా నిర్మించడంతో జంపన్న వాగు దాటడానికి అనువుగా లేకపోవడం, కారణంగా ఎడ్ల బండ్ల సంఖ్య 90 శాతం తగ్గింది. అయినా కొందరు పాత పద్ధతిలోనే, ప్రస్తుతం వందల సంఖ్యలో మాత్రమే ఎడ్ల బండ్లపై జాతరకు వస్తున్నారు. మొట్ట మొదటి సారిగా 1998లో నాటి అవిభక్త రాష్ట్ర ప్రభుత్వం మేడారంతో పాటు పరిసర గ్రామాలలో కూడా అంతర్గత బిటి, సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టడంతో దుమ్ములేసే అవకాశం గణనీయంగా తగ్గింది. ఇటీవలి కాలంలో కోట్లాది నిధులతో సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వ కృషి జరిగిన క్రమంలో, రెండేళ్ల కోసారి జరిగే జాతర సమయంలో వచ్చే భక్తులు మేడారానికి రవాణా మార్గాలు కూడా మెరుగవడంతో తాము అనుకున్నపుడు, ఎప్పుడంటే అప్పుడు వెళ్లి సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనాలు చేసుకుంటున్నారు. గోదావరిపై వంతెనల నిర్మాణంతో పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చత్తీస్ గఢ్, మహారాష్ట్ర, ఒడిసాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు. విస్తృతమైన సోషల్ మీడియా ద్వారా మేడారం జాతర ప్రపంచ వ్యాపితం అయింది. గిరిజన జాతరగా మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతరను ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు నిర్వహించేందుకు కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర ఘనంగా జరుగనుంది. జాతరలో భాగంగా నాలుగు రోజులపాటు వివిధ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించ నున్నారు.నాలుగు రోజులలో ఏరోజు ప్రత్యేకత ఆ రోజుకు ఉంది. ఉత్తర తెలంగాణ నుండి అధిక సంఖ్యాకులైన భక్తులు ఈ జాతరకు సనాతన సంప్రదాయ వారసత్వ ఆచారంలో భాగంగా క్రమం తప్పకుండా వెళ్లడం పరిపాటి. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేవిధంగా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. ఈసారి ఫిబ్రవరి 12, 13, 14, 15వ తేదీలలో సమ్మక్క సారక్క మినీ మేడారం జాతర నిర్వహించేందుకు ఆదివాసి పూజారులు వారం రోజుల ముందే ఆదివాసీల ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ కుంభమేళ మేడారం మహా జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది. ఐతే మహా జాతర జరిగిన మరుసటి యేట ఆదివాసీలు పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఆదివాసీల పండుగ మినీ జాతరగా ప్రాశస్త్యంలోకి వచ్చింది.బుధవారం రోజున మేడారంతో పాటు అనుబంధ గ్రామాలు, ఆలయాలతో ఊరుకట్టు నిర్వహించి, ఆలయాలను శుద్ధి చేసి సంప్రదాయ బద్ధంగా పూజలు చేయడం ఆనావాయితీ. ఫిబ్రవరి 12న మండ మెలిగే పండుగ, 13వ తేదీన సారలమ్మ అమ్మవారి గద్దె, 14వ తేదీన సమ్మక్క గద్దె శుద్ధి చేసి సమ్మక్క - సారలమ్మలకు భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు అనుమతిస్తామని చెప్పారు. మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురారు. కానీ, గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు.దీంతో మహా జాతర సమాప్తమవుతుంది.

# గుణదల మేరీమాతను దర్శించుకున్న కేశినేని వెంకట్

**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్** విజయవాడ :దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న గుణదల మేరీమాత ఆలయాన్ని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు కేశినేని వెంకట్ సందర్శించారు. గుణదల మేరీ మాత ఉత్సవాలు సందర్భంగా మంగళవారం గుణదల చర్చిలో కేశినేని వెంకట్ కొవ్వొత్తులు వెలిగించి మేరీమాత ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గుణదల పుణ్యక్షేత్రం రెక్టార్ యేలేటి విలియం జయరాజు ప్రత్యేక ప్రార్థనలు చేసి కేశినేని వెంకట్ కు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన గుణదల మేరీమాత పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాలకు తరలివచ్చే భక్తులతో పాటు రాష్ట్ర ప్రజలందరిపై మేరీమాత ఆశీస్సులు మెండుగా అందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ దాసరి గాబ్రియేల్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళితరత్న) ,టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, టిడిపి సీనియర్ నాయకులు నరసింహ చౌదరి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సొంగా సంజయ్ వర్మ, తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దేవరపల్లి ఆంజనేయులు, విజయవాడ అర్బన్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జి.వి.నరసింహారావు, తూర్పు నియోజకవర్గ



ఐటిడిపి ఇన్చార్జ్ సిద్దెల వివేక్, గుణదల చర్చ్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఎన్.విజయరాజు, కౌన్సిల్ సభ్యులు దాసరి సిల్వ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయకు నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు.



**పాతపట్నం ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి న్యూస్..** భారతీయ జనతా పార్టీ పూర్వ రూపమైన జన సంఘ్ సిద్ధాంత కర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా, బిజెపి శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వర రావు అధ్వర్యంలో బిజెపి నాయకులు, దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అర్పించారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతమైన ఏకాత్మా మానవతావాదం, అంత్యోదయ బిజెపిలో ప్రతి కార్యకర్త పాటించాలని, వీరి వర్ధంతిని పార్టీ సమర్పణ దివస్ గా పాటిస్తుందని సిరిపురం తేజేశ్వర రావు తెలిపారు. బిజెపి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వర రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవిబాబ్జి, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వర రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి దుర్గారావు గాంధి, ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు గొలివి కరుణాకరరావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు బూరె నరేంద్ర చక్రవర్తి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బైపల్లి రాజేశ్వరి, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దన్నాన మదన్, శ్రీకాకుళం వెస్ట్ మండలం అధ్యక్షుడు చింతాడ భూషణ రావు, చాగలమర్రి లక్ష్మీనారాయణ, బడే తాతారావు తదితరులు పాల్గొన్నారు

## కాకినాడ పోలీస్ వేగానికి ఒక యువకుడు బ్రతికాడు-

**ఆత్మహత్య చేసుకుంటున్నా వ్యక్తిని కాపాడిన అన్నవరం పోలీస్**



శంఖవరం మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ వాసు ఫిబ్రవరి 11 : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ఎస్సై గారికి పి గన్నవరం సిఐ గారు సత్తి జ్యోతి వెంకట శ్రీరామ్
శ్రీనివాసరావు కాపు
వీరవల్లిపాలెం అయినవల్లి మండలం కోనసీమ జిల్లా అనే యువకుడు ఆత్మహత్య చేసుకోబోతున్నాడని సమాచారాన్ని అందజేయగా అన్నవరం ఎస్ఐ గారు సదరు విషయాన్ని కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ %ఖ్రూ% గారు మరియు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి శ్రీహర్ రాజుగారు మరియు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్యపారావు గారికి సదరు విషయాన్ని తెలియపరచి వారి సూచనల ప్రకారం ఆ సెల్ఫీ వీడియోలును బట్టి సదరు వ్యక్తి ఏదైనా లాడ్జిలో సూసైడ్ చేసుకుంటున్నట్లుగా అనిపించి సదరు లాడ్జి యజమానులు అందరినీ అలర్ట్ చేయగా 8 నిమిషాల వ్యవధిలో బాలాజీ లాడ్జ్ ఓనర్ వనపర్తి భరత్ సదరు వీడియోను గమనించి ఆ యొక్క వ్యక్తిని గుర్తుపట్టి వాళ్ళ లాడ్జి కాకపోయినా పక్క వేరే లాడ్జిలో ఇతను దిగడాన్ని గమనించి వెంటనే ఆ లాడ్జి లోనికి వెళ్లి తలుపు తట్టి అతని బయటికి రప్పించి అతని యొక్క ప్రాణాలు కాపాడి సదరు విషయాన్ని వెంటనే అన్నవరం ఎస్సై గారికి తెలియజేయగా అన్నవరం ఎస్సై గారు వారి సిబ్బంది సహాయంతో అతనిని పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి కౌన్సిలింగ్ నిర్వహించి వారి బంధువులకు తెలియపరచి వారు వచ్చేవరకు సరైన సర్వేలెన్సు ఉంచి వారి బంధువులకు రాగానే అప్పగించగా వారి యొక్క బంధువులు పోలీసు స్పందించిన తీరు పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేశారు పోలీసు ఇంత శరవేగంగా స్పందించడం వల్లనే మా బాబు మాకు దక్కాడని కన్నీటి పర్యంతమయ్యారు. అన్నవరం ఎస్ఐ గారు వెంటనే గుర్తుపట్టి ఆ వ్యక్తి ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించిన బాలాజీ లాడ్జ్ వనపర్తి భరత్ను అభినందించారు

## జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మానను కలిసిన నియోజకవర్గ నేతలు

- పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఆహ్వానం
- నియోజకవర్గ పరిస్థితులపై చర్చ



**ఆమదాలవలస , ఫిబ్రవరి 11 :** మాజీ డిప్యూటీ సీఎం , శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ను వైకాపా రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ ,వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణ రావు ) , ఆమదాలవలస ఎంపీపీ ప్రతినిధి, మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీరామ మూర్తి ,పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 13 వ తేదీన ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమానికి ధర్మానకు ఆహ్వానం పలికారు. అనంతరం నియోజకవర్గం లో ప్రస్తుత పరిస్థితులపై , జరుగుతున్న పరిణామాలు , సమస్యలపై ఆయనకు వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ధర్మాన నియోజకవర్గ పరిస్థితులను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కూర్మనాధుడిని దర్శించుకున్న మాజీ టీటీడి చైర్మెన్ కనుమూరి

**ఘనంగా స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది**

**మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వైకాపా నేతలు**

**కండువాతో సత్కరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు కృష్ణదాస్ ,రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ, కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు**



**శ్రీకాకుళం , ఫిబ్రవరి 11:** గార మండలం శ్రీకూర్మం గ్రామంలో వెలసియున్న శ్రీ కూర్మనాథుడిని మాజీ టీటీడి చైర్మెన్ కనుమూరి బాపిరాజు మంగళవారం నాడు సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ కమిటీ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పురోహితుల వేద మంత్రోర్చనల మద్య కూర్మ నాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం,జిల్లా వైకాపా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ , రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ, వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ , రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు (లక్ష్మణరావు ),పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ , ఆమదాలవలస ఎంపీపీ ప్రతినిధి మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీరామమూర్తి , అందవరపు సూరిబాబు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కండువా తో సత్కరించారు. పార్టీ నేతలతో ఆయన మమేకమై ముచ్చటించారు.

## అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం గజ స్థంభం కు విరాళం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** శ్రీ కోదండ రామస్వామి నూతన దేవాలయం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమానికి 30,000 (వేల రూపాయలు) ఆర్థిక విరాళం.

ఈరోజు గుంతకల్ పట్టణం మోదీనాబాద్ లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా, లక్ష్మణ,హనుమంత్ సమేత కోదండ రామస్వామి మరియు నవగ్రహ సుబ్రహ్మణ్య ధ్వజ శిఖర ప్రతిష్ట పూజ కార్యక్రమానికి గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి 20000 రూపాయలు ,డాక్టర్ పత్తి హిమబిందువు 10000 రూపాయలు విరాళం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆహ్వానం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండరామా మాజి మార్కెట్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ వీరముసలమ్మ దేవి గోపుర సంప్రోక్షణ శిఖర కళశ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట



ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి స్వస్తిశ్రీ ఒకరోజు నామ సంవత్సర ఉత్తరానయ్య శిశిర రుతువు మాఘమాసం తేదీ15.2.2025. శనివారం ఉదయం 10:30 నిమిషాలకు నుండి 11:30. నిమిషాలలోపు పామిడి మండలం, అన్నం పల్లి గ్రామం సమీపము గల శ్రీ శ్రీ శ్రీ వీరముసలమ్మ దేవాలయం నందు గోపుర సంప్రోక్షణ శిఖరకులశ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట జరుగున పెద్దలు నిశ్చయించినారు కావున తామెల్లరు వచ్చేసి తీర్థప్రసాదాలు గైకొని అమ్మవారిని అనుగ్రహం పొందవలసిందిగా కోరుచున్నాము
దేవాలయ గోపురం నిర్మాణం ముందువైపు మంటపం దక్షిణభాగం షెడ్ కళాశం మొత్తం ఖర్చు అంతయు కర్నూలు జిల్లా తుగ్గలి మండలం పగడిరాయి గ్రామస్తులు కీర్తిశేషులు అనమా రాజు సుంకప్ప ధర్మపత్ని లక్ష్మీదేవి గార్ల పెద్ద కుమారుడు అనుమ రాజు రంగన్న ధర్మపత్ని ఆదిలక్ష్మి గార్ల ఆర్థిక సహకారం వచ్చే నిర్మాణం గావింపబడినది. మరియు స్తంభము దాతలు పొగరు టీ. ముసలి రెడ్డి ధర్మపత్ని వెంకటలక్ష్మి

## ఎమ్మెల్యే కూన రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసిన సిరిపురం తేజస్వరరావు..



**పాతపట్నం ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీకాకుళం జిల్లా బీజేపీ నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన సిరిపురం తేజేశ్వరరావు బీజేపీ నాయకులు కలిసి ఆమదాలవలస అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా సమస్యలపై, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో బిజెపి నాయకులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని రవికుమార్ ని కోరారు, తమ సహకారం పార్టీ నేతలపై ఉండాలని తెలిపారు. దినిపై ఎమ్మెల్యే కూన రవికుమార్ సానుకులంగా స్పందించారు. ఈ సమావేశంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబెర్ చల్లా వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రటరీ చల్లపల్లి గాంధీ,పూర్వ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు,బూరె నరేంద్ర చక్రవర్తి,గోలివి కరుణాకర్,సూరపు నాయుడు,పాతిన గడ్డయ్య, అప్పారావు,స్వాతి,రాజేశ్వరి, రాజు వెంకట్, మదన్ మోహన్, లక్కీ, ఆమదాలవలస శ్రీకాకుళం,బీజేపీ కార్యకర్తలు అందరు పెద్ద ఎత్తున పాల్గున్నారు..

# వైసిపి పార్టీ బలోపేతమే లక్ష్యం

**13 వ తేదీన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం**

**ప్రారంభించనున్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ**

**ఆమదాలవలస , ఫిబ్రవరి 11 :** ఆమదాలవలస నియోజకవర్గం లో వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతమే ప్రతీ ఒక్కరి లక్ష్యంగా కృషి చేయాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు ఆమదాలవలస లో పార్టీ శ్రేణులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈ నెల 13 వ తేదీ గురువారం నాడు ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉదయం 9 గంటలకు వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ స్పీకర్ , శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాలకు చెందిన వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు , కార్యకర్తలు, సర్పం చులు , ఎంపిటిసిలు,అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ పరిస్థితులపై ఆయన చర్చించారు. ప్రస్తుతం నియోజకవర్గ సమన్వయ కర్తగా వ్యవహరిస్తున్న వారు అభ్యర్థులుగా భావించవద్దని తెలిపారు. గ్రామస్థాయి నుండి ప్రతీ ఒక్క కార్యకర్తను కలుపుకుంటూ పార్టీ బలోపేతం కోసం చర్యలు చేపట్టాలన్నారు. విభేదాలకు పోయి నియోజకవర్గంలో పార్టీ కుంటుపడే పరిస్థితి తీసుకురావద్దని పేర్కొన్నారు. సీనియర్



నాయకులను అగౌరవ పరిచే నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదీనపార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు (లక్ష్మణరావు ), ఆమదాలవలస ఎంపీపీ ప్రతినిధి , మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీరామ్ మూర్తి ,పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్,పలువురు నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలి





**ఆర్థిక సాధికారత సాధించాలి**

**మండల మహిళా సమాఖ్య సమావేశంలో ఎమ్మెల్యే కూన రవికుమార్**

**పొందూరు ,ఫిబ్రవరి 11 :** మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలని , అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు. పొందూరు మండల కేంద్రంలో సెర్ప్ డిఆర్డిఎ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు పొందూరు కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ మండల మహిళా సమాఖ్య ఈ.సి ,సి.సి మండల స్థాయి టి. ఓ.టి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా బలోపేతానికి వారి ఆర్థిక సాధికారతకు పలు సూచనలు అందజేశారు. బ్యాంకుల ద్వారా పొదుపు సంఘాల ద్వారా ప్రతీ ఒక్క మహిళా స్వయం సమృద్ధి సాదించాలన్నారు. స్వయం ఉపాధి దిశగా చర్యలు చేపట్టి ఇంటిని చక్కదిద్దుకోవడం తో పాటు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. మహిళలకు అండగా నిలుస్తూ ,వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుండి మహిళా స్వయం శక్తి సంఘాలు ధాన్యం కొనుగోలు చేసే విధంగా అవకాశం కల్పిస్తామని, తద్వారా వారికి మరింత ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీయం లు ఆర్ మూర్తి , గురుగుబెల్లి శ్యామలరావు ,వెలుగు మండల మహిళా సంఘాల అధ్యక్షురాలు పైడి అరుణ , సి.ఎఫ్ లు,మహిళలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ప్రథమ వార్షికోత్సవాలు పురస్కరించుకొని ల మంగళవారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి సన్నిధిలో రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్త మమత దంపతులులకు ప్రత్యేక పూజలు నిర్వహించి డిఆర్ఎం దంపతులు హయగ్రీవ సరస్వతి హెూమంలో పాల్గొనడం జరిగినది. అనంతరం స్కూల్ పిల్లలకు వారి చదువులు వారి మంచి బంగారు భవిష్యత్తుకై ఆలయ అర్చకులు బీజాక్షరం వారి నాలకపైన రాయడం హైగ్రీవ మంత్రం మంత్రం ఉపదేశించడం జరిగినదిజరిగినది అనంతరం ఆలయ అర్చకులు నందకిషోర్ మాట్లాడుతూ ఈరోజు ఎంతో ప్రత్యేకమైనటువంటి రోజు స్వామివారి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 3వ రోజు ఐగ్రీవ సరస్వతి హెూమాలతో పాటు ఉత్సవమూర్తులకు అభిషేకాలు ఆలయ ప్రాంగణంలోపల్లకి సేవలు పల్లకి సేవలు అత్యంత అత్యంత రమణీయంగా కనుల పండుగగా స్వామి అమ్మవార్ల దివ్య ఆశీస్సులతో కార్యక్రమాలు జరుగుతుండడం

శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఎవరైతే దర్శిస్తారో వారి జన్మ ధన్యం ఏ సమస్యలు ఉన్న ఆర్థిక మానసిక అద్వైలియా అరోగ్య విద్యా ఉద్యోగ పెళ్లి సంతానం సమస్యలన్నీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు

ఆలయ కర్త పరశురాముడు మాట్లాడుతూ ఈరోజు స్వామివారి ప్రథమ వార్షికోత్సవ 3 వరోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముఖ్య ఆహ్వానితులుగా రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా మమత దంపతులు చేసే ఆలయ ప్రాంగణంలోని అన్ని ఉపాధ్యాయులు దర్శించి లక్ష్మీనారాయణ స్వామిని దర్శించడం హయగ్రీవ హెూమంలో పాల్గొనడం జరిగినది ఆలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అలాగే పిల్లలకు ప్రత్యేకం చదువు జ్ఞాపకశక్తి వారి మానసిక ధైర్యం కొరకు బీజాక్షర మంత్రం అర్చకులు వ్రాయించడం జరిగినది. 12 - 2 - 25 పెద్ద ఎత్తున లక్ష్మీనారాయణ స్వామి సుదర్శన హెూమం మధ్యాహ్నం 4 గంటలకు లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం గరుడ వాహనము పై స్వామి అమ్మవార్ల గ్రామ రథోత్సవం పెద్ద ఎత్తున మంగళ వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో జరుగును గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుచున్నాము కార్యక్రమంలో డి ఆర్ ఎం పిఏ మురళి రామ్ చరణ్ తేజ సౌమ్య నాగరాజు భవాని సరోజమ్మ విమల ఆలయ ట్రస్ట్ శంకర్ సంధ్య సుదర్శన్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా పరిధిలోని రిసార్ట్స్ లాడ్జీలు హెూటల్స్ దాబాల నిర్వాహకులను హెచ్చరించారు ఎస్పీ ఆదేశాలతో గత రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని రిసార్ట్స్ లాడ్జీలు హెూటల్స్ దాబాలు రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించారు జిల్లాలో నేరాలను నియంత్రించడానికి అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడానికి ముందస్తు చర్యలలో భాగంగా పోలీస్ అధికారులు తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు హెూటళ్ళు లాడ్జీలు రిసార్ట్స్ లలో బస చెయ్యడానికి వచ్చే వారి వివరాలు క్షుణ్ణంగా నమోదు చేసుకొని గుర్తింపు కార్డులను తనిఖీ చెయ్యాలని నిర్వాహకులకు సూచించారు వారు ఎక్కడి నుంచి వస్తున్నారు ఏ పని మీద వచ్చారు ఎన్ని రోజులు పాటు బస చేస్తారు వంటి వివరాలను రికార్డులలో పొందు పరచాలని తెలిపారు వచ్చి పోయే వారు స్పష్టంగా కనిపించే విధంగా నిర్వాహకులు తగిన విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఆస్కారం కల్పిస్తే యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు జిల్లాలో అసాంఘిక కార్యాలపాలను నేరాలను కట్టడి చేసే ఉద్దేశంతో తరచు సోదాలు నిర్వహించడం జరుగుతుందన్నారు నేర నియంత్రణలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు నిర్వాహకులు సహకరించాలని సూచించారు అవాంఛనీయ ఘటనల గురించి సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని లేదా డయల్ 112 కు కాల్ చేసి



సమాచారం అందజేయాలన్నారు సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు

# సాగర తీరంలో పుణ్య స్థానాలు ఆచరించే భక్తులకు భద్రత..

**ఏర్పాట్లను పరిశీలించిన విశాఖ రేంజ్ డీఐజీ, అనకాపల్లి జిల్లా ఎస్పీ**

**అధికారులకు పలు సూచనలు చేసిన రేంజ్ డీఐజీ..**

**డ్రోన్లుద్వారా పరిస్థితులు పరిశీలించాలని ఎస్పీ ఆదేశాలు..**

**అనకాపల్లి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మాఘ పౌర్ణమి సందర్భంగా భక్తులు జాగరణ చేసి సముద్ర తీరంలో పుణ్య స్నానాలు ఆచరించి సమీప ఆలయాలను సందర్శించే సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి మరియు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి పూడిమడక మెరైన్ పోలీస్ స్టేషన్, అచ్యుతాపురం మరియు రాంబిల్లి పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా పోలీసులు మరియు మెరైన్ పోలీసులు, భక్తుల భద్రత మరియు బందోబస్తు విధులు, వాహనాలు పార్కింగ్ తదితర అంశాలపై అధికారు లను అడిగి తెలుసుకున్నారు. గజ ఈతగాళ్లను, బోట్లను ఏర్పాటు చేసి పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ప్రజల భద్రతకు హెచ్చరికలు జారీ చేయడం, సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల నిఘా ద్వారా పర్యవేక్షించాలన్నారు. సంస్కృతిక కార్యక్రమాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటన జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్, రాంబిల్లి ఇన్స్పెక్టర్ సి.హెచ్.నర్సింగరావు మరియు పూడిమడక మెరైన్ ఇన్స్పెక్టర్ సింహాద్రి నాయుడు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## సిహెచ్సి పారిశుద్ధ్య కార్మికుల పిఎఫ్ నిధులు గల్లంతు.సీఐటీయూ.



పోదూరు /పెనుగొండ, ఫిబ్రవరి 11,ప్రజాజ్యోతి న్యూస్. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న పదిమంది పారిశుధ్య కార్మికుల పిఎఫ్ నిధులను కాంట్రాక్టర్ కార్మికులకు చెల్లించకుండా గైర్హాజరైనట్టు తెలిసిందని సీఐటీయూ నాయకులు షేక్ పాదుషా అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి చంద్ర సవేరి కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా షేక్ పాదుషా మాట్లాడుతూ కార్మికులకు చెందిన పిఎఫ్ నిధులు 2024 మార్చి నెల నుండి ఏజెన్సీ కాంట్రాక్టర్(ఫస్ట్ ఆబ్జెక్టివ్ ప్రైవేట్ లిమిటెడ్) చెల్లించడం లేదని, మూడు నెలల వేతనాలు బకాయి పెట్టాడని అన్నారు. ఈ విషయంపై అధికారులకు తెలియజేసినాపట్టించుకోవడం లేదన్నారు.కొత్తగా తీసుకొచ్చిన ఓపి బ్లాక్ నందు, ఇన్ పేషంట్ల బ్లాక్ నందు కార్మికులకు పని భారం పెరిగినందున అదనంగా కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. ఉన్న కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ సవేరి మాట్లాడుతూ కాంట్రాక్టర్ కార్మికుల పిఎఫ్ నిధులు, వేతనాలు మంజూరు విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నాడని, ఉన్నతాధికారుల దృష్టిలో ఈ విషయం ఉందని తెలిపారు. కార్మికులకు పిఎఫ్ నిధులు తక్షణం చెల్లించాలని అలా జరగకపోతే ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కేడియం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ లో పేద విద్యార్థినికి ఉచిత సీటు

**అభినందనలు తెలిపిన పొందూరు విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం సభ్యులు**



**పొందూరు , ఫిబ్రవరి 11 :** శ్రీకాకుళం జిల్లాలో విశ్వ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థినులకు కేడియం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ కానూరు నారాయణ రావు తన ఇనిస్టిట్యూట్ లో ప్రతీ ఏడాది మేనేజ్మెంట్ కోటా లో ఒక సీట్ ను ఉచితంగా ఇచ్చేందుకు నిర్ణయించుకున్నారు. మంగళవారం నాడు పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ కంచి కామాక్షి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఈ ఏడాదికి పొందూరు చెందిన సింహాద్రి ఈశ్వర రావు(చంటి) కుమార్తెకు ఈ సీటును కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంతో విద్యార్థినికి సీట్ కేటాయించడం పై పొందూరు విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం సభ్యులు తమ అభినందనలు తెలియజేశారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నన్ను నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు - లాయర్ హేమాద్రి



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి, స్థానిక ప్రజానీకానికి చేస్తున్న సేవలను గుర్తించి నన్ను గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్ గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు అని లాయర్ హేమాద్రి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాకు ఊహ తెలిసినప్పుడు నుండి తెలుగుదేశం పార్టీకి విశేషంగా కృషి చేశానని ఆనాడే గుంతకల్ పట్టణ తెలుగు యువత అధ్యక్షునిగా ఉంటూ నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించాను అన్నారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో సైతం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు చేశామన్నారు. జిల్లాలోని సీనియర్ తెలుగుదేశం పార్టీ రాజకీయ నాయకులతో కలిసి ఎన్నో పోరాటాలు చేశామన్నారు. దాదాపు 15 కేసులను ఎదుర్కొన్నామన్నారు. 2023 సెప్టెంబర్ నెలలో నారా చంద్రబాబునాయుడు పై స్కిల్ డెవలప్మెంట్ కేసులు బనాయించి జైలుకు పంపితే ఆయనకు మద్దతుగా రిలే నిరాహార దీక్షలు చేశామన్నారు. నా సేవలను గుర్తించి నేడు రాష్ట్ర ప్రభుత్వం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించినందుకు అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రత్యేకంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి, స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి స్థానిక ప్రజానీకానికి నా యొక్క కృతజ్ఞతలు అన్నారు.

## చెల్లెల్ని చూసి నేర్చుకో

**హైదరాబాద్ :** సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ కౌంటర్ ఇచ్చారు. రీ సర్వే చేయాలంటే.. కేటీఆర్, ఆయన కుటుంబం దరఖాస్తు చేసుకోవాలి. సర్వే అంటున్న కేటీఆర్.. చెల్లి కవితను చూసి నేర్చుకోవాలి. సర్వే, ప్రొఫార్మాలో ఎక్కడ తప్పులు జరిగాయో కేటీఆర్ చెప్పాలి. ఎమ్మెల్యేలలో అసంతృప్తి అనేది నాకు తెలీదు..నేను ఎవరిని ఎంకరేజ్ చేయడంలేదు. దేవాదాయ శాఖలో ఉద్యోగుల కొరత ఉంది.అడ్మినిస్ట్రేషన్‌కు ఇబ్బంది అవుతుంది. రెవెన్యూ నుంచి ఉద్యోగులను తీసుకోవడం ఇప్పుడు కొత్తేమీ కాదు. లీగల్ లిటికేషన్స్‌లో లేని వాటిని మొదటి దశలో సర్వే చేయాలని అదేశించాం. రాష్ట్రంలో ఎక్కడెక్కడ కుంభాభిషేకాలు చేయాలో లిస్ట్ సిద్ధం చేయాలని ఆదేశాలు ఇచ్చాం. కాళేశ్వరంలో కుంభాభిషేకం చేయక 42 ఏళ్లు అవుతుంది. ఫారెస్ట్‌లలో సర్వేయర్ల ప్రొటెక్షన్‌పై ఎలాంటి ఫిర్యాదులు లేవు. గత పదేళ్ళలో దేవాదాయ శాఖ భూములు కబ్జా అయ్యాయి.

# నలుగురు గంజాయి దొంగల అరెస్ట్..

**25.75 లక్షలు విలువైన గంజాయి స్వాధీనం..**

**అధికారులను,సిబ్బందిని అభినందించిన అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా..**




**అనకాపల్లి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను పోలీస్ అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 25.75 లక్షల విలువైన 515 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మంగళవారం మీడియా వివరించారు. మాకవరపాలెం పోలీసులు పైడిపాల జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్న బొలెరో వ్యాన్ ను, 3 మోటార్ సైకిల్ పై వస్తున్న నలుగురు నిందితులు పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నారు. ఈ సందర్భంగా నిందితుల వద్ద నుంచి 25,75,000 రూపాయలు విలువైన 515 కేజీల గంజాయి, ఒక బొలెరో వ్యాన్, మూడు మోటార్ సైకిల్స్, 4 సెల్ ఫోన్ లన స్వాధీనం చేసుకున్నారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాకి వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు, నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మ, మాకవరపాలెం ఎస్సై పి.దామోదర్ నాయుడు మరియు సిబ్బంది పైడిపాల జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా పోలీసులు 22 ప్లాస్టిక్ గోనె సంచులలో ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పెద్ద ఎత్తున గంజాయి స్వాధీనం చేసుకుని, నిండితులను అరెస్టు చేసినందుకు నర్సీపట్నం డీఎస్పీ పోతురెడ్డి శ్రీనివాస రావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు , ఎస్.బి ఇన్స్పెక్టర్ బాల సూర్యరావు, నర్సీపట్నం రూరల్ సి.ఐ ఎల్.రేవతమ్మ , మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు, నాతవరం ఎస్సై సిహెచ్.భీమరాజు, మాకవరపాలెం హెచ్.సి డి.నరసింగరావు, పి.సిలు సి.హెచ్ రామకృష్ణ, ఏ.సంతోష్ కుమార్, హెచ్.జి ఎల్.గంగరాజు మరియు ఐటి కోర్ టీమ్ మూర్తి లను అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. మీడియా సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు పాల్గొన్నారు.

# భక్తులకు ప్రత్యేక అలంకరణలో శ్రీ మద్ది స్వామి దర్శనం..





**మంగళవారం కావడంతో ఆలయానికి పోటెత్తిన భక్తులు..**

**ఉదయం నుంచి క్యూ లైన్లో వేచి ఉన్న భక్తులు ..**

**జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం సందర్భంగా భక్తుల పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థానం చుట్టుపక్కల ప్రాంతాలను నుంచే కాకుండా రాష్ట్ర నలుమూల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుఝామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాతసేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారికి ప్రీతికరమైన భక్తులు తమలపాకులతో విశేష పూజలు నిర్వహించారు. భక్తుల హనుమద్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తులు శ్రీస్వామి వారి ఆలయము చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మద్ది ఆంజనేయ స్వామి తమ కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తులు కొలుస్తారు. మద్యాహ్నం వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణ 1,28,653 రూపాయలు సమకూరినట్లు దేవస్థానం ఈవో ఆర్ వి చందన తెలిపారు. సుమారు 1500 మంది భక్తులకు స్వామి వారి నిత్యాన్నదాన సత్రం లో అన్నప్రసాద వితరణ జరిగినట్లు ఈవో వెల్లడించారు. శ్రీ స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

# అంతర్రాష్ట్ర నేరగాళ్ళ ఆరుగురు అరెస్ట్..






**పట్టుబడిన ఇరానీ గ్యాంగ్..**

**నిందితుల నుంచి 40 లక్షలు విలువైన 50 కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం..**

**సిబ్బందిని అభినందించిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ..**

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన చైన్ స్నాచింగ్ కి సంబంధించి ఆరుగురు సభ్యులు కలిగిన ఇరానీ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు 40 లక్షల రూపాయల విలువ గల 50 కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల కాలంలో తూర్పుగోదావరి జిల్లాలో చైన్ స్నాచింగ్ కేసుల విషయాన్ని జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాలుగు ప్రత్యేక బృందాలను, రాజమండ్రి నగరం చుట్టూ ప్రత్యేక చెక్ పోస్ట్ లను, రాత్రి,పగలు నిరంతర పోలీస్ గస్తీ బృందాలను పెంచి, చైన్ స్నాచర్ల గురించి పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. సాంప్రదాయ మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ప్రత్యేక దర్యాప్తు బృందాలను పంపించి, ఒరిస్సా మరియు ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దులలో ఉన్న మారుమూల గ్రామాలను సైతం ఎస్పీ జల్లెడ పట్టించారు. ఈ క్రమంలో కాతేరు గామన్ బ్రిడ్జి పోలీస్ చెక్ పోస్ట్ వద్ద ఒరిస్సా రాష్ట్రం కరియార్ రోడ్ గ్రామానికి చెందిన ఆరుగురు ఇరానీ గ్యాంగ్ ముఠా పోలీసులకు చిక్కింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ మంగళవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. పట్టుబడిన ఇరానీ గ్యాంగ్ ఆంధ్ర, తెలంగాణ, ఒరిస్సా, మహారాష్ట్ర, ఛత్తీస్ఘడ్ రాష్ట్రాల పోలీసులకు మోస్ట్ వాంటెడ్ గా ఉన్నట్లు విచారణలో వెల్లడైనట్లు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన ముఠాలో జహీర్ హుస్సేన్, కిస్మత్ అలీలపై ఆంధ్ర, తెలంగాణ, ఒరిస్సా, మహారాష్ట్ర, ఛత్తీస్గడ్ రాష్ట్రాలలో పలు చైన్ స్నాచింగ్ మరియు దొంగతనాల కేసులు ఉన్నట్లు తెలిపారు.గుట్టుచప్పుడు కాకుండా ఆంధ్రా-ఒరిస్సా సరిహద్దు గుండా దట్టమైన ఏజెన్సీ దారుల్లో మోటార్ సైకిల్స్ పై వందల కిలోమీటర్ల ప్రయాణించి, రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ లకు ఇరానీ ముఠా సభ్యులు పాల్పడినట్లు తెలిపారు. కొద్ది రోజుల క్రితం గోకవరం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేయబడిన చెక్ పోస్ట్ వద్ద, ఈ ముఠా సభ్యులను అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసు సిబ్బందిని చంపాలనే ఉద్దేశంతో గుద్దుకుంటూ ఆగకుండా ఇరానీ గ్యాంగ్ ముఠా తప్పించుకున్నట్లు తెలిపారు.
వివిధ రకాలైన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించి ఈ ముఠా సబ్యుల కదలికలను కనిపెట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో చైన్స్ స్నాచింగ్ చేసిన ఇరానీ ముఠాను పట్టుకోవడంలో చురుకైన పాత్ర పోషించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.

## అక్రమ మద్యంతో పట్టుబడిన వ్యక్తిని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోట కృష్ణారావు..



**పాతపట్నం ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి న్యూస్** సారవకోట మండలం వండ్రారయి గ్రామ నివాసి అయిన చంద్రమౌళి అనే వ్యక్తి 6 మద్యం సీసాలు (1.08 లీటర్ల మద్యం) ను అక్రమము గా కలిగి యుండి పట్టుపడగా సదరు వ్యక్తి ని అరెస్ట్ చేసినట్లు పాతపట్నం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోట కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భముగా కృష్ణా రావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అక్రమ మద్యం రవాణా నాటు సారా పై ఉక్కు పాదము మోపడమైనదని,ఏటివంటి ఎక్సైజ్ నెరములు జరుగుతున్న టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి సమాచారము ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. సమాచారము ఇచ్చిన వారి వివరాలు గోప్యముగా ఉంచుతామని ఆయన తెలిపారు. నేరాలను అరికట్టేందుకు ప్రజలు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ తో చేయి కలపాలని ఆయన కోరారు. పెరిగిన మద్యం రేట్లు పట్టికలు మద్యం షాపుల వద్ద అమర్చడమైనదని ఆయన తెలిపారు.

## రైతు విశిష్ట సంఖ్య నమోదును నిలిపివేయాలి..

**ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం డిమాండ్**



**ఏలూరు,ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** రైతు విశిష్ట సంఖ్య (భూ ఆధార్) నమోదును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిలుపుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మంగళవారం ఏలూరు అన్నే భవనంలో అయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య (భూ ఆధార్) నమోదు చేస్తున్నదని చెప్పారు. భూ ఆధార్ నమోదు చేసుకున్న వారికి మాత్రమే పి. ఎం కిసాన్ సమ్మాన్ నిధి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం, పంటల బీమా వంటి రైతు సంక్షేమ పథకాలు వర్తిస్తాయని భ్రమలు కల్పిస్తున్నారని అన్నారు.భూ ఆధార్ నమోదు కాని వారికి సంక్షేమ పథకాలు వర్తించవని ప్రభుత్వం బెదిరింపులకు దిగడం దారుణమని విమర్శించారు. భూ ఆధార్ నమోదు ప్రక్రియలో భూమిలేని లక్షలాదిమంది కౌలు రైతులకు ఎలాంటి గుర్తింపు ఉండదని, కౌలు రైతులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు కావని అయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న భూ ఆధార్ నమోదు రైతుల కోసమా? కార్పొరేట్ కంపెనీల కోసమా? అని శ్రీనివాస్ ప్రశ్నించారు. భూ ఆధార్ (రైతు విశిష్ట సంఖ్య) నమోదు పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం తెచ్చిన రైతు వ్యతిరేక విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేస్తున్నదని,భూ ఆధార్ నమోదు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని కోరారు. భూ ఆధార్ అమలు వల్ల రైతులకు జరిగే లాభ, నష్టాల గురించి అఖిల పక్ష రైతుసంఘాలతో, రైతుల సమస్యలపై పనిచేస్తున్న వివిధ సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు.

## ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి..

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం..**

**డి ఈ ఐ సి కేంద్రాన్ని ప్రారంభించిన న్యాయమూర్తి..**




**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** సమాజంలో పిల్లలకి ఎటువంటి లోపాలు ఉండకూడదని హై కోర్టు ఆదేశాల మేరకు "జిల్లా ప్రారంభ జోక్యం కేంద్రాలు" ఏర్పాటు చేసుకోవడం ద్వారా సర్వే జరుగుతున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో డోర్ టు డోర్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో భావి భారత పౌరులు ప్రతి ఒక్కరూ ఎటువంటి లోపాలు లేకుండా పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆ దిశలో హైకోర్టు ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలోనూ డిఈఐసి సెంటర్లను ప్రారంభించినట్లు చెప్పారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, డిఎం అండ్ హెచ్ ఓ, జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ, మండల సెక్రటరీ వారందరితో కలిపి ఒక టీం గా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి జిల్లా లో ఈ టీంలు ఆయా ప్రాంతాల్లో దివ్యాంగులు పిల్లలు ఉన్నట్లయితే సంబంధించిన వ్యక్తుల సమాచారాన్ని వెంటనే తెలుసుకొని తక్షణ చర్యలు చేపట్టడం దివ్యాంగులు పిల్లలు గుర్తించడం జరుగుతుందని ఆమె అన్నారు. డోర్ టు డోర్ క్యాంపెయిన్ ఫిబ్రవరి 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరుగుతుందని అన్నారు. డిస్టిక్ లీగల్ అథారిటీ సొసైటీ క్రింద ఉన్న తూర్పుగోదావరి, కోనసీమ అల్లూరి సీతారామరాజు, కాకినాడ జిల్లాలకు సంబంధించిన ప్రాంతాలలో నమోదైన కేసులు రిఫరెన్సుకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ ఉన్న డిఈఐసి కేంద్రాన్ని సందర్శించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఎవరైనా తల్లిదండ్రులు చిన్నారులను, దివ్యాంగులను ఇంటి వద్దనే ఉంచుకొని పనికి వెళ్లే తల్లిదండ్రులను గుర్తించి అలాంటి వారిని ప్రభుత్వ వాహనాలలోనే ప్రభుత్వాసుపత్రికి తరలిస్తామన్నారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో చిన్నారుల వైద్య సేవల విభాగాన్ని సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, సిబ్బంది తో సమీక్ష నిర్వహించి, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి(ఇన్చార్జి) ఎస్.కె. జానీ భాషా, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ కుమారి , డి. ఇ. ఐ. సి ప్రోగ్రాం ఆఫీసర్ డా .డి. హరి చంద్రప్రసాద్ , పిల్లల వైద్యురాలు డా. ఇంద్రజ , డి. ఇ. ఐ. సి. గవర్నమెంటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు విస్తృతంగా అవగాహన

బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ జిల్లా వ్యాప్తంగా పాఠశాల కళాశాలల విద్యార్థులకు జిల్లా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు మంగళవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు సైబర్ మోసాలు పోక్సో చట్టం గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ ఈవ్-టీజింగ్ రోడ్డు భద్రత నియమాలు పలు ఇతర విషయాల గురించి పోలీస్ అధికారులు వారి పరిధిలోని విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు ప్రస్తుత సమాజంలో నేరాలు జరుగుతున్న తీరును గురించి విద్యార్థులకు వివరించి వాటి బారిన పడకుండా ఎలా అప్రమత్తంగా వ్యవహరించాలో వివరించారు రోడ్డు భద్రత నియమాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు బాలికలను మహిళలను అసభ్యకరమైన సైగలు మాటలతో వేధిస్తూ ఈవ్-టీజింగ్ కు పాల్పడితే నూతన చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు సైబర్ నెరగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వాట్సాప్ టెలిగ్రామ్ పేస్ బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ల ద్వారా లింకులు పంపి మొబైల్ ఫోన్ లను హ్యాక్ చేసి సమాచారాన్ని చోరీ చేస్తున్నారని తెలిపారు సోషల్ మీడియా ద్వారా వచ్చే తెలియని లింక్ లు క్లిక్ చెయ్య వద్దని సూచించారు సైబర్ నేరస్థుల ఉచ్చులో పడి విలువైన డబ్బును కోల్పోతున్నారు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అపరిచితులకు వ్యక్తిగత సమాచారం ఓటీపీ లను పంచుకోవద్దని సూచించారు ఎవరైన సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయాలని తెలిపారు అత్యవసర పరిస్థితుల్లో పోలీసు శాఖ నుండి సహాయం



పొందడానికి టోల్ ఫ్రీ నెంబర్ 112కి కాల్ చేయాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు

## నేడు గోవింద శంఖారావం ... చలో తిరుపతి కార్యక్రమం

- కదం తొక్కిన స్వామీజీలు
- తిరుమల ఏడుకొండలు ముద్దు...ముంతాజ్ వద్దు అంటూ నినాదం
- టీటీడి పరిపాలన భవనం ముందు నిరసన

ఏపి సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ



**పొందూరు , ఫిబ్రవరి 11 :** కలియుగ వైకుంఠంలా అలరారుతున్న తిరుమలకు వెళ్ళే మార్గంలో అలిపిరి సమీపంలో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ముంతాజ్ హొటల్ నిర్మాణాన్ని నిలిపివేయాలని స్వామీజీలంతా నేడు తిరుపతిలో శాంతి యుత ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నామని ఏపి సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ తెలిపారు. ఈ మేరకు పొందూరు మండలం కృష్ణా పురం ( గారపేట )గ్రామం నుండి శ్రీనివాసా నంద ఆధ్వర్యంలో స్వామీజీలంతా మంగళవారం నాడు తిరుపతి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు కొండలు ముద్దు ముంతాజ్ హొటల్ వద్దు అనే నినాదంతో స్వామీజీలంతా ఏకతాటిపై టీటీడి పరిపాలన భవనం ముందు నేడు బుధవారం నాడు ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. హిందువుల మనోభావాలకు విరుద్ధంగా నిర్మితమవుతున్న ముంతాజ్ హొటల్ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయడమే కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపారు. సుమారు 250 మంది స్వామీజీలు ,మాతాజీలు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నట్లు ఆయన తెలియజేశారు

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా ఎమ్మెల్యే వేగేశన ప్రచారం

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ఉమ్మడి గుంటూరు - కృష్ణ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం బాపట్ల నియోజకవర్గం లో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల పట్టణం 32 వార్డులో ఇంటింటికి తిరిగి వెళ్లి కరపత్రాలను అందజేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఉమ్మడి కోటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బలపరిచిన సందర్భంగా బాపట్ల నియోజకవర్గం లో ఇంటింటికి ప్రచార నిమిత్తం వెళ్తుంటే చిరునవ్వుతో ఆదరించటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు గత ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీని గెలిపించి ఆదరించారు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇంటింటికి వెళ్లినప్పుడు వీరి ఆదరణ చూస్తుంటే 27వ తారీఖున జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీగా గొప్ప మెజారిటీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుస్తారని ఎమ్మెల్యే వేగేశన ఈ సందర్భంగా తెలియజేశారు ఈ ప్రచార సమయంలో గ్రాడ్యుషన్ వాటర్ బిడ్డ తల్లి అవటం వలన తన దగ్గర ఉన్న బిడ్డను ఆ బిడ్డను ఎమ్మెల్యే తన చేతుల్లోకి తీసుకుని రెండు నిమిషాలు ప్రచారం పక్కనపెట్టి మైమరచి ఆ చిన్న బిడ్డని లాలించడం ప్రచారంలో ఉన్న ప్రజలకు నాయకులకు ఎంతో ఆహ్లాదాన్ని నింపింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త



నామన వెంకట శివన్నారాయణ మందపాటి ఆంధ్రేయ బిజెపి బాల నారాయణ దగ్గుమగల్లి సుభాషణ రావు అడే వంశి దగ్గుమగల్లి కిరణ్ కుమార్ దగ్గుమల్లి రాణి నాగభూషణ కుమారి మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు

## గుంతకల్లు లో గంజాయి దొంగ అరెస్టు



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి** :అనంతపురం జిల్లా ఎస్పీ యొక్క ఆదేశాల మేరకు గుంతకల్లు డిఎస్పి యొక్క సూచనల మేరకు 2025 సం.రం, ఫిబ్రవరి నెల, 11 వతేదీన ఉదయం 06.00 గంటల సమయము నందు గుంతకల్ టౌన్, షికారి కాలనీలోని షికారి నాగరాజు, వయస్సు-22 సం. రాలు, తండ్రి పేరు లేట్ రమేష్ అను ముద్దాయి ఇంటి ముందర గుంతకల్ 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ %దీ%. మనోహర్ ఒక కిలో గంజాయిని స్వాదినం చేసుకొని ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపడం అయినది. సదరు గంజాయిని ముద్దాయి అయిన షికారి నాగరాజు ఓడిస్సా రాష్ట్రము, భువనేశ్వరి కి వెళ్లి అక్కడ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ లలో గుర్తు తెలియని వ్యక్తి నుండి సుమారు 1000 గ్రాములు గంజాయిని %=ం%. 10,000/- రూపాయలకు కొనుకొని తిరిగి గుంతకల్ కు వచ్చి 1000 గ్రాములను చిన్న, చిన్న ప్యాకెట్ లు గా సుమారు 250 ప్యాకెట్ లు చేసి ఒక్కొక్క దానిని 150 రూపాయలకు అమ్ముతాడు అని పోలిసుల విచారణలో తెలిసినది ప్రస్తుతం కేసు విచారణలో ఉన్నది ప్రజలను కోరుకోవడమేమంటే గంజాయి మత్తు పదార్థము మానవ శరీరంపై విపరీతమైన దుష్ప్రభావాలు కలగజేయును గంజాయిని సేవించరాదు ఎవరైనా గంజాయిని కలిగిన అమ్మిన చట్టరీత్యా నేరము ఎవరైనా గంజాయి గురించి గానీ ఇతర అక్రమ చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం అందజేసినచో వారి వివరాలు గోపిగా ఉంచబడతాయి

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వీరామం గా సాగుతున్న డొక్కా సీతమ్మ క్యాంటీన్



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై జనసైనికులు తో కలిసి పేదలకు అన్నం వడ్డించారు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 400 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు ,గోన శివ,అడబాల వీరబాబు, కె కనకరాజు,మల్లేపలి గణేష్,కొలమూరి భద్రరావు, రేవూరి శ్రీను, బచ్చల రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నైదాన రఘుని పరామర్శిస్తున్న నాయకులు




**కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ రవి** కిర్లంపూడి మండలం యాదవ్ సంఘం అధ్యక్షుడు మరియు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు నైదాన రఘుకి ఈ మధ్యకాలంలో యాక్సిడెంట్ జరిగి మోకాళ్ళకు సర్జరీ జరిగింది మొదటిసారి ఆపరేషన్ విజయవంతం కాకపోవడంతో మరల జనవరి 8వ తారీఖున మోకాలు సర్కిల్ జరిగింది అది తెలుసుకున్న భారతీయ చైతన్య యువజన పార్టీ పత్తిపాడు నియోజకవర్గ కన్వీనర్ గొంప శివకుమార్ మరియు దేవర్ శీను కోన గంగాధర్ రాజనగరం మండలం వ డి శ్ లేరు గ్రామ వైసీపీ నాయకులు గ్రామ సర్పంచ్ ఏలి యాజర్ చిన్న తదితర నాయకులు ఆయన ఇంటి వద్ద వెళ్లి యోక్షమాలు అడిగి తెలుసుకుని ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని ధైర్యం చెప్పారు

## మేరీ మాత ఉత్సాహల్లో ఉచితంగా వాటర్ ప్యాకెట్లను వితరణ చేసిన పత్రి రమణ



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** ప్రత్తిపాడు నియోజకవర్గం కార్మిక నాయకుడు పత్రి రమణ సేవా గుణంతో ఆయన స్థాపించిన మదర్ థెరిసా సంక్షేమ సేవా సంఘం ద్వారా దాతల సహకారంతోనూ,తన సొంత నిధులతోనూ అనేక సేవా కార్యక్రమాలు నిత్యం చేస్తూ ఉంటారు. అందులో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో మరియ గిరి కొండపై జరుగుచున్న మేరీ మాత ఉత్సాహల్లో భాగంగా మేరీ మాత అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు సుమారు 5 వేల వాటర్ ప్యాకెట్లను తన సొంత నిధులతో వితరణ చేశారు. ఈ సందర్భంగా పత్రి రమణ మాట్లాడుతూ మేరీ మాత అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు దాహార్తి తీర్చేందుకు ప్రతి సంవత్సరం లాగే ఉచితంగా వాటర్ ప్యాకెట్లను వితరణ చేశానన్నారు. రానున్న రోజుల్లో పేదలకు,వృద్ధులకు దాతల సహకారంతో మదర్ థెరిసా సంక్షేమ సేవా సంఘం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చారి సూర్య ప్రసాద్ పాల్గొన్నారు.

## పేదలను అక్కున చేర్చుకుంటున్నా ముదునూరి



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామనికి చెందిన కొప్పన బాబురావు భార్య ను కాకినాడ మెడికవర్ హాస్పిటల్ లో ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ సందర్భంగా డాక్టర్ ని కలిసి మాట్లాడి మెరుగైన వైద్యం అందజేయాలని తెలిపారు ఈ కార్యక్రమం లో బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు దెందుకూరి హరిరాజు శ్రీను కళ్యాణ్ ఎకీల్ తదితరులు పాల్గొన్నారు

# పట్టణాల నుంచి పల్లెలకు పాకిన డ్రగ్స్ కల్చర్



**నిజామాబాద్ :** జిల్లాలో విద్యార్థులే టార్గెట్ గా గంజాయి అమ్మకాలు సాగుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే హై స్కూల్ విద్యార్థులతో పాటు కాలేజీ విద్యార్థులకు గంజాయిని పరిచయం చేస్తున్నారు. లేత ప్రాయంలోనే పిల్లలను ఈ విషపు అలవాట్లు తమకు బానిసలుగా మార్చేసు కుంటున్నాయి. కొందరు గంజాయి వ్యాపారులు మార్గమేదైనా సరే, అడ్డగోలుగా డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల వ్యాపారంలోకి దిగి సమాజాన్ని నాశనం చేస్తున్నారు.

**గంజాయి చాక్లెట్లు.. సిగరెట్లు..**

స్కూల్ విద్యార్థులనే టార్గెట్ గా చేసుకుని చీకటి వ్యాపారులు గంజాయిని మిక్స్ చేసి తయారు చేసిన చాక్లెట్లను, సిగరెట్లను కొందరు గంజాయి విక్రేతలు స్టూడెంట్స్ కు రహస్యంగా అమ్ముతున్నారు. చదువులో వెనకబడిన వారిని, రఫ్ అండ్ టఫ్ గా ఉండి, అప్పుడప్పుడు గుట్కాతింటూ మొరటుగా కనిపించే కొంతమంది స్కూల్ విద్యార్థులను గుర్తించి వారిని ముందుగా ఈ గంజాయిని అలవాటు చేసేందుకు సెలెక్ట్ చేసుకుంటున్నారు. వారితో స్నేహం పెంచుకుని మెల్లిగా వారికి మందును అలవాటు చేయడం, దావత్ లతో వారితో పాటు కూర్చోనివ్వడం చేస్తారు. తరువాత నెమ్మదిగా వారి ఎదుటే గంజాయిని స్టయిల్ గా గంజాయిని పీలుస్తూ వారిలో ఆసక్తిని కలిగిస్తారు. వారి ఆసక్తిని గమనించాక కొద్దికొద్దిగా గంజాయిని వారికి అలవాటు చేస్తారు. ఇక అంతే కొద్దిరోజుల వరకు గంజాయిని ఫ్రీగా ఇచ్చి బాగా అలవాటయ్యాక డబ్బులుంటేనే ఇస్తామంటారు. దీని కోసం పిల్లలు ఇళ్లలో దొంగచాటుగా డబ్బులు తీసుకుని వచ్చి కొంటారు. కొద్ది రోజులు పోయాక మీకు గంజాయి ఫ్రీగా దొరకాలంటే మీలో కొందరికి అలవాటు చేయాలని, వారితో వ్యాపారం చేయాలని చిట్కాలు నేర్పుతారు. ఇలా ఈ అలవాటును పరిచయం చేసి వ్యసనంగా మార్చడమే కాకుండా వ్యాపారం లోకి కూడా దింపి పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు.

**యువకులను దందాలోకి దింపుతున్న వ్యాపారులు..**

చలాకీగా మాట్లాడి మాటలతో ఆకర్షించే లక్షణాలున్న 20 నుంచి 25 ఏళ్ల వయస్సులోపు యువకులను గంజాయి వ్యాపారులు ఈ దందాలో దింపుతున్నారు. తమకు నమ్మకంగా పనిచేస్తాడన్న నమ్మకమున్న కొందరిని కొద్ది నెలల పాటు గమనించి వ్యాపారులకు వారి మీద నమ్మకం కలగగానే ఈ దందాను వారికి పరిచయం చేసి వారికి వచ్చే లాభాలను వివరిస్తున్నారని తెలుస్తోంది. దందాలో దిగగానే టార్గెట్ లు ఫిక్స్ చేసి టార్గెట్ రీచ్ అయిన వారికి ఆకర్షణీయమైన ప్యాకేజీలతో కట్టిపడేస్తున్నారని సమాచారం. వీరు చేస్తున్న దందాను రహస్యంగా వీడియోలు తీసి, కస్టమర్లతో మాట్లాడుతున్న కాల్స్ ను రికార్డ్ చేసి వీరికి తెలియకుండానే దందా నిర్వహిస్తున్న ప్రధాన సూత్రధారులు తమ వద్ద భద్రంగా ఉంచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఎప్పుడైనా వీరి వ్యాపార సంబంధాలు చెడి దందాను వదిలి వెళతానన్నా, లేదంటే దందా గురించి పోలీసులకు, మీడియాకు సమాచారం ఇద్దామనే ఆలోచన చేసినా వీరి వద్ద భద్రపరుచుకున్న వీడియోలు, కాల్ రికార్డ్ లతో బ్లాక్ మెయిల్ చేసి తమ గుప్పిట్లోనే ఉంచుకునేలా వ్యూహాత్మకంగా వ్యవహ రిస్తున్నట్లు సమాచారం. ఒక్కసారి ఈ దందాలో చిక్కుకున్నా, అలవాటుకు గురైనా బయట పడటం చాలా కష్టమని ఈ దందా గురించి బాగా తెలిసిన కొందరు చెపుతున్నారు.

**మెదడు పై ప్రభావం చూపుతున్న గంజాయి మత్తు..**

ఎండు గంజాయి నింపిన సిగరెట్లను తాగే అలవాటు చేసుకున్న విద్యార్థులు చదువులో పూర్తిగా వెనకబాటుకు గురై చాలా మంది పరీక్షల్లో ఫెయిలై భవిష్యత్తును నాశనం చేసుకున్నట్లు తెలుస్తోంది. చాలా మంది సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు కూడా ఈ వ్యసనానికి బానిసలై జీవితాలు పాడు చేసుకున్న వారు ఉమ్మడి జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. గంజాయి, డ్రగ్స్ అలవాటున్న వారికి దీని ప్రభావం నేరుగా మెదడు పై చూపిస్తుందని, మత్తులోకి దిగాక తామేం చేస్తున్నామో, తమ హోదా, స్టేటస్, కుటుంబం, పరువు అన్నీ మరిచిపోయి ఓ ట్రాన్స్ లో ఉంటారని, వారేం చేస్తున్నారో వారికే తెలియని స్థితిలో దారుణాలు చేస్తారని నిపుణులు చెపుతున్నారు.

**నిజామాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో..**

డ్రగ్స్ కు బాగా బానిసైన నగరానికి చెందిన ఓ 30 ఏళ్ల గొప్పింటి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కొద్ది నెలల క్రితం ప్రైవేట్ హాస్పిటల్ లో హంగామా క్రియేట్ చేశారు. ఇన్ పేషెంట్ గా చికిత్స పొందుతున్న ఆయన హాస్పిటల్ లోని సీజర్ ను చేతిలో పట్టుకుని అందరినీ బెదిరిస్తూ, హాస్పిటల్ లోని అద్దాలు ధ్వంసం చేసి నడిరోడ్డుపైకి పరుగెత్తాడు. సుమారు గంటన్నర పాటు నడిరోడ్డుపైనే హాస్పిటల్ సిబ్బందికి, పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు చుక్కలు చూపించాడు. ఇలాగే బయటికి కనిపించని దృశ్యాలు ఎన్నో కుటుంబాల్లో వారికి కంటికి కునుకు లేకుండా చేస్తున్నాయి. మానసిక ప్రశాంతతను దూరం చేస్తున్నాయి. నగరంలో గ్యాంగ్ వార్ లో కత్తులు దూసుకుంటున్న వారిలో కూడా చాలా మంది యువకులు ఈ గంజాయి అలవాటుకు బానిసలైన వారున్నారని, ఆ మత్తులోనే చిన్న పాటి గొడవలకు సైతం కత్తులతో దాడులు చేసుకుంటున్నారని, ఒకరినొకరు పొడుచుకునే స్థాయికి వెళు తున్నారని తెలుస్తోంది. గంజాయి నియంత్రణకు ఎక్సైజ్, పోలీస్, టాస్క్ ఫోర్స్ అధికారులు చర్యలు తీసుకుంటున్నప్ప టికీ ఇంకా పూర్తి స్థాయిలో గంజాయి పై నియంత్రణ సాధించలేకపోతున్నారు. దీంతో గంజాయి స్మగ్లర్లు తమదైన శైలిలో వ్యాపారం కొనసాగిస్తుండటం సమాజానికి ప్రమాదక రంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# శివరాత్రి ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ సమీక్ష



**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అవసరమైన ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఈఓలతో సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశనీ నిర్వహించారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, భద్రకాళి తదితర దేవస్థానాల్లో అవసరమైన ఏర్పాట్లపై అధికారులు మంత్రికి వివరించారు. గత ఏడాది శివరాత్రి నిర్వహణా అనుభవాల ఆధారంగా ఈ ఏడాది చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రధానసీగా క్యూ మేనేజ్ మెంట్, మంచి నీటి వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్ల(తడకలతో) ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారుల నుండి మంత్రి సురేఖ వివరాలు సేకరించారు. మహాశివరాత్రి నేపథ్యనీలో శివాలయ క్షేత్రాలకి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలీస్ శాఖ సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఆయా దేవాలయాలున్న పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో స్థానిక, ఆంగ్ల భాషల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, వరంగల్ డిసి సంధ్యరాణి, ఆర్జేసీ రామకృష్ణ, హైదరాబాద్ డీసీ కృష్ణ ప్రసాద్, జిల్లా అసిస్టెంట్ కమిషర్లు, అన్ని ప్రముఖ శివాలయాల ఈవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పరవళ్లు తొకుతున్న కాళేశ్వర జలాలు





**కాల్వల వద్ద ఆనందం తో పరవశించిన హరీష్ రావు.**

**సిద్దిపేట :** చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు, కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తరువాత మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖి చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధర లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. సన్ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర (ఓూఖ) కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్ రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్లైన్లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కెసిఆర్ గారి దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్ రావు గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీష్ రావు విమర్శించారు. రైతుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు

## దాతృత్వం చాటుకున్న సెయింట్ మేరీస్ యాజమాన్యం



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** అన్నవరం గ్రామంలో గల సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిర్వహిస్తున్న కరస్పాండెంట్ సూర్య మంగళవారం నాడు రావులపాలెం గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బ్లైండ్ హాస్టల్ విద్యార్థుల సహాయార్థం 20,000 రూపాయలు విరాళాన్ని శుభోదయ బ్లైండ్ హాస్టల్ కరస్పాండెంట్ కె.ఈశ్వరరావుకు, సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియ స్కూల్ కరస్పాండెంట్ సూర్య అందజేశారు ఈ సందర్భంగా స్కూల్ సిబ్బంది టీచర్లు సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు వారి తల్లి తండ్రులు విరాళాల సేకరణలో తమ వంతు సహాయం అందించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు

## ఉదయం 5 గంటల నుండి మున్సిపాలిటీ పరిధిలో ప్రతిరోజు స్పెషల్ డ్రైవర్ నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్






**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 23 వ వార్డు వివేకానంద కాలనీ మునిసిపల్ పార్కును కమిషనర్ జి రఘునాథరెడ్డి సిబ్బందితో కలిసి మంగళవారం పరిశీలించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా తడి చెత్త,పొడిచెత్త మరియు హానికర వ్యర్థాలను వేరు చేయడం తదితర అంశాలను ప్రభుత్వం రూపొందించింది ప్రజలు ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులకు అందించే చెత్తను తడి చెత్త పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తరువాత మాత్రమే అందించాలని కాలనీ ప్రజలకు కమిషనర్ అవగాహన కల్పించారు ఈ మూడింటిని అందించే ప్రజల సౌకర్యార్థం పురపాలక సంఘం నుండి డస్ట్ బిన్స్ ను ప్రజలకు పంపిణీ చేశారు ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ద్వారా ఆదర్శ వార్డుగా వివేకానంద కాలనీ ను ఎంపిక చేసేమని తెలిపారు అనంతరం అక్కడ వున్న ప్రజలతో మాట్లాడుతూ హోమ్ కంపోస్ట్ విధానం ఇతర పారిశుద్ధ్య అంశాలను గూర్చి ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం పురపాలక సంఘ పరిధిలోని 4,10,20,29 మరియు 30 వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ జి ప్రసాద్ శానిటరీ ఇన్స్పెక్టర్లు సి హెచ్ కరుణ డి శ్రీనివాసరావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ మెప్మాసి ఎం ఎం నర్రా సుబ్రహ్మణ్యం వివేకానంద కాలనీ సొసైటీ సభ్యులు సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

## రంగరాజన్ ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**రంగారెడ్డి :** చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు మంగళవారం పరామర్శించారు. అయన ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసారు. దాడి ఘటనను అడిగి తెలుసుకున్నారు. మహేందర్ రెడ్డి మాట్లాడెఉతూ దేవుని పేరు, రాముని పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరం. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రంగరాజన్ పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నాం. రాముని పేరు పై దాడులు చేస్తే సహించేది లేదు. నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచమని ఆదేశిస్తున్నామని అన్నారు.

## సంగారెడ్డి అంబెద్కర్ స్టేడియం అభివృద్ధికి 32 కోట్లు మంజూరు చేయండి

**సంగారెడ్డి :** సంగారెడ్డి బి ఆర్ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కొరకు 32 కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డికి తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్టేడియం కు సంబంధించిన ప్రతిపాదనలు అందచేయడం జరిగింది అందులో ఇండోర్ స్టేడియంలో బాస్కెట్ బాల్ ,కబ్బడ్డి,షటిల్, చెస్,హ్యాండ్ బాల్,వాలీ బాల్, జిమ్,మరియు ఔట్ డోర్ లో సింథటిక్ 800 మీటర్స్ రన్నింగ్ ట్రాక్,ఫుట్ బాల్,హాకీ,ఖో ఖో,బాక్స్ క్రికెట్ అన్ని క్రీడలను అభివృద్ధి చేయుటకు గాను సుమారు 32 కోట్ల రూపాయల ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయా చైర్మన్ తోపాజి అనంత్ కిషన్ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రామచందర్ నాయక్ కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతి లాల్,యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనపై మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్, బిజెపిలకు లేదు

**కరీంనగర్ :** కరీంనగర్ లో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన దేశానికే మార్గదర్శకం. భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ ఎప్పుడో స్పష్టం చేశారు ఎవరి లెక్క ఏంటో తేలాలని. బిఆర్ఎస్ బిజెపి దొందు దొందే రాంగ్ డైరెక్షన్ లో పోయేలా లాగ ఈ రెండు పార్టీలు ప్రవర్తిస్తున్నాయని అన్నారు. బిఆర్ఎస్ బిజెపిలకు కుల గణనపై మాట్లాడే నైతిక అర్హత లేదు.బిజేపి కులగణనను వ్యతిరేకిస్తు అపిడపిట్ ధాఖలు చేసింది.మొన్నటి సర్వేలో పాల్గొనని వారు కేసిఆర్ కేటీఆర్ హరీష్ రావు కు ఫామ్ లు పంపుతున్నాం.



# ఈ కూరగాయలోని ఆరోగ్య ప్రయోజనాలు


మార్కెట్లో వేల సంఖ్యలో కూరగాయలు అందుబాటులో ఉన్నప్పటికీ, కొన్ని కూరగాయలు కొన్ని సీజన్లలో మాత్రమే లభిస్తాయి. మరికొన్ని కూరగాయలు శీతాకాలంలో మాత్రమే లభిస్తాయి. అలాంటి కూరగాయలలో ఒకటి చిక్కుడు. ఈ ఆకుపచ్చని కూరగాయ పోషకాలకు శక్తివంతమైనది. చిక్కుడులో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ కూరగాయలో విటమిన్లు ఎ, సి, కె లతో పాటు, ఇనుము, కాల్షియం, మెగ్నీషియం కూడా సమృద్ధిగా నిండి ఉంటాయి. ఇందులో ఉండే లుటిన్ వృద్ధాప్యంలో కంటిశుక్లం, దృష్టి లోపం ప్రమాదాన్ని తగ్గిస్తుంది.ఇది తక్కువ కేలరీలు కలిగిన కూరగాయ. అంతే కాదు, ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది బరువు తగ్గే వారికి సహాయపడుతుంది. ఇది అధిక ఫైబర్ కలిగిన కూరగాయ, రక్తంలో చక్కెరను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. మెగ్నీషియం కూడా చిక్కుడులో పుష్కలంగా లభిస్తుంది. దీనివల్ల నిద్రలేమి సమస్య తగ్గుతుంది. చిక్కుడులో జింక్ కంటెంట్ ఆక్సీకరణ ఒత్తిడిని నివారించడంలో సహాయపడుతుంది. ఇది అనేక రకాల అనారోగ్యాలను తగ్గించడంలో సహాయపడుతుంది. బీన్స్‌లో ఇనుము, రాగి, జింక్, మెగ్నీషియం, భాస్వరం, ప్రోటీన్, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. ఇది మెదడు, గుండె, జీర్ణక్రియ, క్యాన్సర్ రక్షణ, చిగుళ్ల ఆరోగ్యం, మానసిక స్థితి మార్పులు, శక్తిని పెంచేవి వంటి లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. చిక్కుడు పోషకాల సంపద. ఫైబర్ అధికంగా ఉండే ఈ కూరగాయలో మీ గుండెను రక్షించే ఫ్లేవనాయిడ్లు కూడా ఉంటాయి. ఇందులో ప్రోటీన్, ఫైబర్, ఫోలేట్, నియాసిన్, పిరిడాక్సిన్, రిబోఫ్లేవిన్, థియామిన్, సోడియం, పొటాషియం, కాల్షియం, రాగి, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్, భాస్వరం, సెలీనియం, జింక్ వంటి పోషకాల పుష్కలంగా ఉన్నాయి.చిక్కుడును రెగ్యులర్ గా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. ఇది శరీరానికి తగిన శక్తిని అందించి వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇవి హృద్రోగాలు, క్యాన్సర్ వంటి సమస్యలను సైతం దూరం చేస్తాయి. చిక్కుడులో ఉండే క్యాల్షియం, విటమిన్ డి ఎముకలను దృఢంగా మారుస్తుంది. గర్భిణీలు, బాలింతలు, వ్యాయామం చేసేవారు వీటిని తీసుకోవడం మంచిది.

## తరచూ అనారోగ్యం పాలవుతున్నారా?



కూరగాయలు, పండ్లు కట్ చేసుకునేందుకు మార్కెట్లో వివిధ రకాల చాపింగ్ బోర్డులు అందుబాటులో ఉంటున్నాయి. రకరకాల డిజైన్లు, రంగుల్లో చూడగానే కొనేయాలనిపించే విధంగా వీటిని తయారు చేస్తున్నారు. కొందరు ఆరోగ్యానికి ప్లాస్టిక్ మంచిది కాదని ఏకంగా చెక్క చాపింగ్ బోర్డులు కొని రిలాక్స్ అవుతున్నారు. కానీ, వీటి గురించి తాజా అధ్యయనాలు ఏం చెప్తున్నాయో తెలిస్తే మీకు వెన్నులో వణుకు పుడుతుంది. మీ ఇంట్లో పిల్లలు తరచూ అనారోగ్యం పాలవుతున్నారా? మీకు కూడా భోజనం తర్వాత ఏదైనా అసౌకర్యంగా అనిపించిన భావన కలుగుతుందా? అయితే మీరు వెంటనే అలర్టవ్వండి. మీరు చేస్తున్న పొరపాట్లే అందుకు కారణం కావచ్చు. మీరు విన్నది నిజమే. కిచెన్ లో మీరు చేసే చిన్న పొరపాట్లే ప్రాణాంతకంగా మారవచ్చు. మీరు వినియోగిస్తున్న చాపింగ్ బోర్డులు మీ ఆరోగ్యాన్ని లోలోపల తినేస్తున్నాయని మీకు తెలుసా? తాజా అధ్యయనాలు ఇవే చెప్తున్నాయి. చాపింగ్ బోర్డుల సంస్కృతి నిజానికి భారతీయులది కానే కాదు. ఫారెన్ ఉత్పత్తుల పుణ్యమా అని భారత్ లోనూ వీటి వినియోగం మొదలైంది. అంతకు ముందు ప్రజలు కూరగాయలు కత్తిరించుకునేందుకు సాధారణ స్టీలు పరికరాలనే ఉపయోగించేవారు. కానీ, ఇప్పుడు చాపింగ్ బోర్డులకు అలవాటు పడి భయంకర వ్యాధులు కొనితెచ్చుకుంటున్నారు. ప్లాస్టింగ్ చాపింగ్ బోర్డులు మంచివి కావనే వార్తలు రావడంతో అంతా సహజంగానే చెక్క చాపింగ్ బోర్డులకు మారిపోయారు. కానీ, ఇవి ఇంకా ప్రమాదకరం అంటున్నారు నిపుణులు. ఇందుకోసం వాడే కలప ఏదైనా రంధ్రాలతో కూడి ఉంటుంది. మనం టమాటోలు, పచ్చిమిర్చి, చికెన్, వెల్లుల్లి వంటివి వీటిపై తరిగినప్పుడు అందులోని సారాన్ని ఇవి సులభంగా గ్రహిస్తాయి. ఆ తర్వాత వీటిలో వ్యాధులకు కారణమైన బ్యాక్టీరియా, శిలీంధ్రాలు పెరగడం మొదలవుతాయి. ఇక వాటిపై కొంతకాలం తర్వాత పగుళ్లు, గీతలు పడ్డప్పుడు ఆ చిన్న ముక్కలు కాస్తా ఆహారంలో కలుస్తాయి. వీటిని తినడం వల్ల మన జీర్ణవ్యవస్థ ప్రమాకర వ్యాధుల బారిన పడుతుందని సీనియర్ వైద్యులు చెప్తున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం వీటి వాడకం వల్ల కలిగే ప్రమాదాలేంటో చూద్దాం. సరిగ్గా శుభ్రం చేయని చాపింగ్ బోర్డుల కారణంగా ఇ కోలి, సాల్మొనెల్లా అనే ప్రాణాంతక బ్యాక్టీరియాలు తయారవుతాయి.

# ఈ రెండు పండ్లను కలిపి తింటే ఎంత డేంజరో తెలుసా?



పండ్లు మన ఆరోగ్యానికి చాలా అవసరం. వైద్యులు సైతం పండ్లు ఎక్కువగా తీసుకోవాలని పదేపదే చెబుతుంటారరు. పండ్ల ద్వారా ప్రొటీన్, ఫైబర్, పొటాషియం వంటి పోషకాలు శరీరానికి అందుతాయి. కొంతమంది వివిధ రకాల పండ్లను సలాడ్ రూపంలో తినడానికి ఇష్టపడతారు. అయితే, అరటిపండు, బొప్పాయి కలిపి తినడం మాత్రం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రెండు ఫ్రూట్స్ కలిపి తినడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి వివరిస్తున్నారు వైద్యులు. పూర్తి వివరాల్లోకి వెళితే. బొప్పాయి,అరటి పండు రెండు విభిన్న స్వభావం కలిగిన పండ్లు. అందుకే వాటిని కలిపి తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు వైద్యులు. బొప్పాయి, అరటిపండు కలిపి తింటే వాంతులు, కడుపునొప్పి, తలనొప్పి, వికారం, ఎసిడిటీ, గ్యాస్టిక్ ప్రాబ్లెమ్, అలర్జీ వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అంతేకాదు..ఉబ్బసం, ఇతర శ్వాసకోశ సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందంటున్నారు. అరటి పండులో శరీరానికి అవసరమైన పొటాషియం, క్యాల్షియం లభించి శరీర కండరాలు కూడా బలపడతాయి. బొప్పాయి ని రెగ్యులర్ గా తినడం వల్ల కొలెస్ట్రాల్ ని అదుపులో ఉంచుతుంది. ఆయుర్వేదం ప్రకారం, అరటిపండు శరీరాన్ని చల్లబరుస్తుంది. బొప్పాయి శరీరాన్ని వేడి చేస్తుంది. రెండు వేర్వేరు స్వభావాలు కలిగిన ఈ రెండు పండ్లను తినడం మంచిది కాదు. ఈ సమస్యలు కూడా సాధ్యమే అంటున్నారు. బొప్పాయి, అరటిపండును విడివిడిగా తినడం మంచిది. వాటిని విడివిడిగా తినడం వల్ల ఈ పండ్లలోని పోషకాలు మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అరటిపండులో కాల్షియం, పొటాషియం, ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు ఉంటాయి. బొప్పాయిలో విటమిన్లు ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, అలాగే అనేక బి కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మంచివి. శ్వాస సమస్యలు ఉన్నవారు బొప్పాయి తినకపోవడం మంచిది. అరటి, బొప్పాయి కాంబినేషన్ తినడం వల్ల సమస్య తీవ్రమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. అంతేకాదు..కామెర్లు సమస్యతో బాధపడుతున్నవారు కూడా బొప్పాయి అస్సలు తినకూడదంటున్నారు. ఇందులోని పపైన్, బీటా కెరోటిన్ కామెర్ల సమస్యను పెంచుతుందని చెబుతున్నారు. అరటిపండు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. బొప్పాయి పండు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. విడిగా తింటే మంచిది. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే బొప్పాయి, అరటిపండు విడివిడిగా తినడం వల్ల శరీరానికి మేలు జరుగుతుంది.

# మామిడి ఆకుల్లో ఆరోగ్య మంత్రం!



మామిడిపండు.. అందరికీ ఎంతో ఇష్టమైన పండు.. పిల్లల నుంచి పెద్దల వరకు మామిడి పండు పేరు వినగానే నోట్లో నీళ్లురుతాయి..ఇది మంచి రుచిని మాత్రమే కాకుండా అనేక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. కానీ, దీనితో పాటు, మామిడి ఆకులు కూడా ఆరోగ్యానికి ఎంతో విలువైనవని మీకు తెలుసా..? వీటిలో చాలా వరకు ఔషధ గుణాలు ఉన్నాయంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మామిడి ఆకులను శతాబ్దాలుగా సాంప్రదాయ వైద్యంలో ఉపయోగిస్తున్నారని చెబుతున్నారు. మామిడి ఆకులతో ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం. మామిడి ఆకులతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణనులు. రక్తపోటును తగ్గించడం, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడం, ఉబ్బసాన్ని నియంత్రించడం, కడుపును ఆరోగ్యంగా ఉంచడం వరకు అనేక ఆరోగ్య సమస్యలలో మామిడి ఆకులు ప్రయోజనాలను అందిస్తాయి. ఒక అధ్యయనం ప్రకారం, మామిడి ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. మాంగిఫెరిన్, ఫ్లేవనాయిడ్లు వంటి అంశాలు వీటిలో కనిపిస్తాయి. ఇవి శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను నియంత్రిస్తాయి. గ్లూకోజ్‌ను మెరుగుపరుస్తాయి. మామిడి చెట్టు ఆకులను సాంప్రదాయకంగా రక్తపోటును తగ్గించడానికి ఉపయోగిస్తారు. వాటిలో క్వెర్సెటిన్, ఐసోక్వెర్సిట్రిన్, ఆస్ట్రాగాలిన్ వంటి క్రియాశీల పదార్థాలు ఉంటాయి. ఇవి అధిక బిపిని తగ్గించడంలో సహాయపడతాయి. వీటితో పాటు, మామిడి ఆకులు బరువు తగ్గించడంలో, కాలేయంలో పేరుకుపోయిన మురికిని తొలగించడంలో, ఫంగస్‌ను వదిలించుకోవడంలో కూడా సహాయపడతాయి. మామిడి ఆకుల నుండి తయారుచేసిన కషాయాన్ని అతిసారం, విరేచనాలు, ఇతర కడుపు సంబంధిత వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు. ఈ ఆకులలో టానిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను శాంతపరచడంలో సహాయపడతాయి. మామిడి ఆకులను తినడానికి సులభమైన మార్గం టీ లేదా కషాయం తయారు చేసుకోవడం. దీని పొడి కూడా అందుబాటులో దొరుకుతుంది. దీనిని గోరువెచ్చని నీటిలో మరిగించి తాగొచ్చు. కానీ ముందుగా, ఒక వైద్యుడు లేదా నిపుణుడి సలహా తీసుకోండి. మామిడి ఆకులలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగిన ఫినాలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఆర్థరైటిస్ వంటి వ్యాధుల వల్ల కలిగే వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ఆస్తమా, బ్రోన్కైటిస్, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల లక్షణాల నుండి ఉపశమనం పొందడానికి సాంప్రదాయ వైద్యంలో మామిడి ఆకు టీని ఉపయోగిస్తారు. ఈ ఆకులు కఫహర లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి రద్దీని తగ్గించడంలో సహాయపడతాయి.

# బిజినెస్

## ఎలక్ట్రిక్ వాహనాలు అత్యధికంగా అమ్ముడయ్యే రాష్ట్రాలు



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతోంది. పెట్రోల్, డీజిల్ ధరలను దృష్టిలో ఉంచుకుని వాహనాల కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో చాలా మంది వినియోగదారులు ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల పట్ల క్రేజ్ వేగంగా పెరుగుతోంది. ప్రజలు ఇప్పుడు ఎక్కువ సంఖ్యలో %జుఎ%లను కొనుగోలు చేస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు బాగా పెరిగాయి. అవి ఇతర రాష్ట్రాల కంటే మెరుగ్గా పనిచేశాయి. ఈ అద్భుతమైన పనితీరు వెనుక అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనవి జనాభా పరిమాణం, సబ్సిడీ వంటి విధానాలు. అందుకే ఎలక్ట్రిక్ టూ-వీలర్లు, ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాల పరంగా టాప్ 10 రాష్ట్రాలు ఏవో తెలుసుకుందాం.. 2024 సంవత్సరంలో 2,10,174 యూనిట్ల అమ్మకాలతో మహారాష్ట్ర ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలలో అగ్రస్థానంలో ఉంది. 2024 సంవత్సరంలో దేశంలో అమ్ముడైన మొత్తం 691,340 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలలో ఇది దాదాపు 30 శాతం. మహారాష్ట్ర దేశ ఆర్థిక రాజధానిగా ప్రసిద్ధి చెందింది. ఆటో కంపెనీలకు కూడా ప్రధాన కేంద్రంగా ఉంది. అనేక తయారీ యూనిట్లు పూణే, ఔరంగాబాద్‌లలో ఉన్నాయి. ప్రసిద్ధ ఎలక్ట్రిక్ స్కూటర్ బజాజ్ చేతక్ కూడా పూణేలో తయారు అవుతోంది. ఈ జాబితాలో కర్ణాటక రెండవ స్థానంలో ఉంది. 2024 సంవత్సరంలో 1,55,454 యూనిట్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కర్ణాటక దేశంలోని ఆటో తయారీ కేంద్రాలలో ఒకటి. ద్విచక్ర వాహన విభాగంలో ఒక పెద్ద పేరు ఏథర్ ఎనర్జీ, దీని ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. 2024 సంవత్సరంలో 1,14,762 యూనిట్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. తమిళనాడు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలలో మూడవ స్థానంలో ఉంది.

## రికార్డ్ స్థాయిలో బంగారం ధరలు

భారతదేశంలో బంగారం ధర వేర్వేరు నగరాల్లో మారుతూ ఉంటుంది. ఎందుకంటే దేశంలో బంగారం కోసం ఒకే రేటు ఇంకా నిర్ణయించలేదు. ఆయా ప్రాంతాల ట్యాక్స్‌ను బట్టి మార్పులు ఉంటాయని గుర్తించుకోండి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై కొత్తగా 25 శాతం సుంకాన్ని ప్రకటించిన తర్వాత ప్రపంచ మార్కెట్లలో బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీని కారణంగా దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం బంగారం ధరలు 10 గ్రాములకు రూ.2 వేల వరకు పెరిగి ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి రూ.88,500కి చేరుకున్నాయి. అయితే ప్రస్తుతం అంటే మంగళవారం అదే పెరిగిన ధరలో కొంత తగ్గి 87,070 వద్ద ఉంది. ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 6 గంటల సమయానికి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,070 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే రూ.99,400 వద్ద ఉంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, క్రితం రోజు అంటే సోమవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం 10 గ్రాములకు రూ.88,500కి చేరుకుంది. గత ట్రేడింగ్ సెషన్‌లో అంటే ఆదివారం ఇది రూ.86,070గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,960 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.87,220 వద్ద ఉంది.ముంబైలో 22 క్యారెట్ల10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,070 వద్ద కొనసాగుతోంది

# మరో రంగంలోకి ముఖేష్ అంబానీ

ముఖేష్ అంబానీ.. ప్రపంచంలోనే అత్యంత ధనుకుల జాబితాలో ఉన్నారు. అంబానీ వ్యాపారం రంగంలో దూసుకుపోతున్నారు. ఇప్పుడు మరో సరికొత్త రంగంలోకి అడుగు పెట్టారు. ఓ కంపెనీలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ డ్రింగ్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. రిటైల్, టెలికాం రంగాలలో సంచలనం సృష్టించిన తర్వాత ముఖేష్ అంబానీ. రిటైల్, టెలికాం రంగాలలో సంచలనం సృష్టించిన తర్వాత ముఖేష్ అంబానీ కంపెనీ రిలయన్స్ ఇప్పుడు స్పోర్ట్స్ డ్రింక్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సోమవారం 'స్పిన్నర్' అనే స్పోర్ట్స్ డ్రింక్‌ను విడుదల చేసింది. ఆ కంపెనీ ఈ పానీయాన్ని దిగ్గజ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ కంపెనీతో కలిసి తయారు చేసింది. ఈ పానీయం గురించి ప్రత్యేకత ఏమిటంటే కంపెనీ దాని ధరను కేవలం రూ.10గా నిర్ణయించింది. ఈ స్పోర్ట్స్ డ్రింక్ రాబోయే 3 సంవత్సరాలలో %వి%1 బిలియన్ స్పోర్ట్స్ పానీయాల మార్కెట్‌ను సృష్టించడంలో సహాయపడుతుందని కంపెనీ తెలిపింది. స్పిన్నర్ పానీయాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి, దాని అమ్మకాలను పెంచడానికి కంపెనీ లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్



కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ వంటి ఐపిఎల్ జట్లతో కూడా భాగస్వామ్యం కుదుర్చుకుంది. రిలయన్స్ స్పిన్నర్‌ను 3 రుచులలో విడుదల చేసింది. ఈ స్పోర్ట్స్ డ్రింక్ నిమ్మ, నారింజ, నైట్రో బ్లూ రంగులలో లభిస్తుంది. ఈ లాంచ్ సందర్భంగా శ్రీలంక దిగ్గజ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ మాట్లాడుతూ, దీని పట్ల నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఒక క్రీడాకారుడిగా, స్పోర్ట్స్ డ్రింక్స్ అవసరాన్ని నేను అర్థం చేసుకున్నాను. అలాగే స్పిన్నర్ ప్రతి భారతీయుడు హైడ్రేటెడ్ గా ఉండటానికి సహాయపడుతుందని నేను ఆశిస్తున్నాను అని అన్నారు. రిలయన్స్ స్పోర్ట్స్ డ్రింక్స్ తయారు చేయడానికి ముత్తయ్య మురళీధరన్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. మురళీధరన్ కు చెందిన ముత్తయ్య బెవరేజెస్ కంపెనీ క్రీడా పానీయాలను తయారు చేస్తుంది. ఇప్పుడు ఈ భాగస్వామ్యం తర్వాత, స్పిన్నర్ స్పోర్ట్స్ డ్రింక్‌ను మైసూర్‌లోని మురళీధరన్ కంపెనీ ప్లాంట్‌లో కూడా తయారు చేస్తారు. స్పిన్నర్ ప్రారంభించిన తర్వాత, ఆ కంపెనీ స్పోర్ట్స్ డ్రింక్ మార్కెట్‌లో కోకా-కోలా, పెప్సికో వంటి కంపెనీలతో పోటీ పడుతుందని భావిస్తున్నారు. కోకా-కోలా కంపెనీ ఈ రంగంలోకి 3 సంవత్సరాల క్రితం ప్రవేశించింది. పెప్సికో దాని 500%ఎశ్రీ% బాటిల్ ధర రూ. 50 ఉంటే రిలయన్స్ స్పిన్నర్‌ను రూ. 10 కి ప్రారంభించింది.

# ఆర్‌బిఐ బంగారు నిల్వలను ఎందుకు పెంచుతోంది?

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ మాట్లాడుతూ, భారతదేశం బంగారం వైపు మొగ్గు చూపడం అమెరికా డాలర్ నుండి దూరమవుతున్నదానికి సంకేతమా అని అడిగారు. ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్ని తాకాయి. 2025లో ఇప్పటివరకు బంగారం ధర 10 శాతానికి పైగా పెరిగింది. సోమవారం బంగారం ధరలు 1.5 శాతానికి పైగా పెరిగి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త టారిఫ్ ప్లాన్‌లను ప్రకటించిన తర్వాత ప్రపంచ వాణిజ్య యుద్ధం భయం కారణంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. ఆదివారం ట్రంప్ అన్ని ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై అదనంగా 25 శాతం సుంకం విధించే ప్రణాళికలను ప్రకటించారు. ఇతర దేశాలు విధించిన రేట్లకు సరిపోయే పరస్పర సుంకాలను ఈ వారం ప్రకటిస్తానని, వాటిని వెంటనే అమలు చేస్తానని కూడా ఆయన చెప్పారు. ఆర్థిక, భౌగోళిక రాజకీయ సంక్షోభాల సమయంలో బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా చూస్తారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. సోమవారం లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ మాట్లాడుతూ, భారతదేశం బంగారం వైపు మొగ్గు చూపడం అమెరికా డాలర్ నుండి దూరమవుతున్నదానికి సంకేతమా అని అడిగారు. అయితే, ఆర్‌బిఐ వద్ద ఉన్న బంగారు నిల్వలతో సహా భారతదేశంలో పెరుగుతున్న బంగారు నిల్వలు ఏ అంతర్జాతీయ కరెన్సీని భర్తీ చేయడానికి ఉద్దేశించింది కాదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.ూచీ× నివేదిక ప్రకారం.. ఆర్బీఐ బంగారం కొనుగోళ్లకు సంబంధించి, బ్యాలెన్స్ రిజర్వ్ పోర్ట్‌ఫోలియోను నిర్వహించడానికి సెంట్రల్ బ్యాంక్ బంగారాన్ని సేకరిస్తోందని సీతారామన్ ధృవీకరించారు. భారతదేశ విదేశీ మారక నిల్వలలో



అమెరికా డాలర్ ప్రధాన భాగంగా ఉన్నప్పటికీ, ఆర్‌బిఐ ఇతర కరెన్సీలు, బంగారంలో కూడా నిల్వలను కలిగి ఉంది. ఈ చర్య డాలర్ నుండి వైదొలగాలని లేదా ప్రత్యామ్నాయ అంతర్జాతీయ పరిష్కార విధానాలపై దృష్టి పెట్టాలని సూచించే బదులు నిల్వలను ఉంచాలనే ఉద్దేశం భారతదేశం వ్యూహంలో భాగమని చెప్పారు. డీ-డాలరైజేషన్ గురించి ప్రపంచవ్యాప్త చర్చలు ఊపందుకున్న సమయంలో కొన్ని దేశాలు వాణిజ్యం, నిల్వలకు ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తున్న సమయంలో ఈ ప్రకటన వెలువడింది. అయితే, భారతదేశంలో బంగారు నిల్వలు పెరగడం అటువంటి మార్పుకు సూచన కాదని సీతారామన్ స్పష్టం చేశారు.

# మరో క్రికెట్ ఫ్రాంచైజీని కొనుగోలు చేసిన ముంబై ఇండియన్స్ యాజమాన్యం

ముంబై ఇండియన్స్ యాజమాన్యం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరో క్రికెట్ ఫ్రాంచైజీని కొనుగోలు చేసింది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఐదు క్రికెట్ ఫ్రాంచైజీలు కలిగిన . తాజాగా ద హండ్రెడ్ లీగ్‌లోని ఓవల్ ఇన్విన్సిబుల్స్ (లండన్ బేస్డ్) ఫ్రాంచైజీలో 49 శాతం వాటాను సొంతం చేసుకుంది. మిగిలిన 51 శాతం వాటాను ఇన్విన్సిబుల్స్ మాతృ సంస్థ అయిన సర్రే కౌంటీ క్రికెట్ క్లబ్ నిలబెట్టుకుంది.
దాని అనుబంధ సంస్థ అయిన వరల్డ్‌వైడ్ ద్వారా సర్రే కౌంటీ క్రికెట్ క్లబ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇన్విన్సిబుల్స్‌లో తమ వాటా కోసం దాదాపు 644 కోట్ల రూపాయలు చెల్లించినట్లు తెలుస్తుంది. ఇంగ్లండ్ మరియు వేల్స్ క్రికెట్ బోర్డు విక్రయించిన మొట్టమొదటి ఫ్రాంచైజీ ఓవల్ ఇన్విన్సిబుల్స్. ప్రస్తుతం ఈ ఫ్రాంచైజీ విలువ 1320 కోట్ల రూపాయలుగా ఉంది. ఓవల్ ఇన్విన్సిబుల్స్‌ను ముంబై ఇండియన్స్ యజమాని నీతా అంబానీ తమ కుటుంబంలోకి స్వాగతించారు. ఈ భాగస్వామ్యంతో ముంబై ఇండియన్స్ అభిమానుల స్థావరాన్ని భారత్‌తో పాటు న్యూయార్క్, దక్షిణాఫ్రికా, ఇప్పుడు ఇంగ్లండ్‌కు విస్తరిస్తున్నామని ఆమె అన్నారు. మా ప్రపంచ క్రికెట్ ప్రయాణంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతున్నామని నీతా అంబాని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

**హండ్రెడ్ లీగ్‌లో ఫ్రాంచైజీని కొన్న మూడో ఐపీఎల్ జట్టు..**







కాగా, ద హండ్రెడ్ లీగ్‌లో ఇటీవలే ఐపీఎల్ ఫ్రాంచైజీలైన లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా పెట్టుబడులు పెట్టాయి. నార్తర్న్ సూపర్‌చార్జర్స్ ఫ్రాంచైజీను సన్‌రైజర్స్ యాజమాన్యం సన్ గ్రూప్ హస్తగతం చేసుకుంది. ఈ ఫ్రాంచైజీలో మొత్తం వంద శాతాన్ని సన్ గ్రూప్ కొనుగోలు చేసింది. అంతకుముందు లక్నో సూపర్ జెయింట్స్ యాజ మాన్యం గ్రూప్.. మాంచెస్టర్ ఒరిజినల్స్ (ఇంగ్లండ్) ఫ్రాంచై జీని కళ్లు చెదిరే ధర వెచ్చించి సొంతం చేసుకుంది. ఒరిజినల్స్ మొత్తం విలువలో 49 శాతాన్ని గ్రూప్ దక్కించుకుంది. భారత కరెన్సీలో ఈ వాటా విలువ రూ. 1251 కోట్లు.

**హండ్రెడ్ లీగ్‌లో ఇన్విన్సిబుల్స్ హవా**

ఓవల్ ఇన్విన్సిబుల్స్ మహిళల జట్టు 2021, 2022 ఎడిషన్లలో ద హండ్రెడ్ విజేతగా నిలిచింది. పురుషుల జట్టు 2023, 2024 ఎడిషన్లలో ఛాంపియన్‌గా నిలిచింది.

**ఐపీఎల్ చరిత్రలో అత్యం?త విజయవంతమైన జట్టు**

ముంబై ఇండియన్స్.. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటిగా ఉంది. ఈ ఫ్రాంచైజీ 2013, 2015, 2017, 2019, 2020 ఎడిషన్లలో ఛాంపియన్‌గా నిలిచింది. ముంబై ఇండియన్స్ రెండు సందర్భాలలో ఛాంపియన్స్ లీగ్‌ను కూడా గెలుచుకుంది. ఇటీవల, కేప్ టౌన్ 2025 టైటిల్‌ను కూడా గెలుచుకుంది. ముంబై ఇండియన్స్ (ఐపీఎల్), ముంబై ఇండియన్స్ (డబ్ల్యూపీఎల్), ఎంఐ న్యూయార్క్ (మేజర్ లీగ్ క్రికెట్), ఎంఐ కేప్‌టౌన్ (సౌతాఫ్రికా టీ20 లీగ్), ఎంఐ ఎమిరేట్స్ (ఇంటర్నేషనల్ లీగ్ టీ20), తాజాగా ఓవల్ ఇన్విన్సిబుల్స్ (ద హండ్రెడ్ లీగ్)

## అదే అతనిలో 'జోష్' తగ్గించింది!
## ఇంగ్లాండ్ కెప్టెన్ పై కోహ్లీ ఫ్యాన్స్ గరం







ఆదివారం జరిగిన రెండో వన్డేలో భారత్ ఇంగ్లాండ్‌పై నాలుగు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కటక్‌లో ఆతిథ్య జట్టు మరో అద్భుతమైన ప్రదర్శనను కనబరిచి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో దక్కించుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ తన పేలవ ఫామ్‌ను అధిగమించి 32వ వన్డే సెంచరీని సాధించడం భారత్‌కు అతిపెద్ద బలంగా మారింది. 305 పరుగుల లక్ష్యాన్ని భారత్ 44.3 ఓవర్లలోనే ఛేదించింది. అయితే, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి నిరాశపరిచాడు. ఎనిమిది బంతుల్లో కేవలం ఐదు పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. 20వ ఓవర్లో కోహ్లీని ఆదిల్ రషీద్ అవుట్ చేశాడు. స్పిన్నర్ విసిరిన అవుట్‌సైడ్ డెలివరీ కోహ్లీ బ్యాట్‌కు తాకి వికెట్ కీపర్ ఫిల్ సాల్ట్ చేతుల్లో పడింది. ఇది కోహ్లీకి మరో దురదృష్టకరమైన ఔటింగ్‌గా మారింది. అయితే, ఈ ఔటైన ఘటనలో ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ పాత్రపై కోహ్లీ అభిమానులు మండిపడ్డారు. కోహ్లీ అవుట్ అయ్యే ముందు ఓ బంతికి, రషీద్ వేసిన మరొక అవుట్‌సైడ్ డెలివరీని కోహ్లీ ఫార్వార్డ్ పాయింట్‌కి ఆడాడు. బంతి బట్లర్ చేతిలో పడింది, అనంతరం అతను కోహ్లీ వైపు విసిరాడు. అయితే, వెంటనే తన తప్పును గుర్తించిన బట్లర్, కోహ్లీకి క్షమాపణ చెప్పాడు. కోహ్లీ కూడా తన చేయిని పైకెత్తి క్షమించానని సూచించాడు. అయితే, కోహ్లీ అభిమానులు మాత్రం ఈ ఘటనను తేలికగా తీసుకోలేదు. బట్లర్ ఉద్దేశపూర్వకంగా కోహ్లీ ఏకాగ్రతను దెబ్బతీసేందుకు అలా చేసాడని ఆరోపించారు. మ్యాచ్ తర్వాత, బట్లర్ రోహిత్ శర్మ సెంచరీని ప్రశంసించాడు. "మేము బ్యాటింగ్‌తో మంచి స్థితిలో ఉన్నాం. కానీ 350 పరుగుల లక్ష్యాన్ని చేరుకునేందుకు మరింత కృషి చేయాలి. రోహిత్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కొన్ని సంవత్సరాలుగా వన్డేల్లో అతను ఇలాగే ఆడుతున్నాడు. మేము మరింత పరుగులు చేయాల్సిన అవసరం ఉంది" అని అన్నాడు. ఇంగ్లాండ్ జట్టు ప్రదర్శనపై కూడా బట్లర్ స్పందించాడు. "మేము పవర్‌ప్లేను అద్భుతంగా ఆడాము, కానీ 330-350 పరుగుల మధ్య లక్ష్యాన్ని సెట్ చేయగలిగితే మంచి రక్షణ కలిగి ఉండేవాళ్లం. సరైన దిశలో అడుగులు వేస్తూ ముందుకు సాగాలి. ఫలితాలు ఇంకా రావడం లేదు కానీ మేము సానుకూలంగా ఉండాలి" అని చెప్పాడు.

# స్పోర్ట్స్


## క్రికెట్ చరిత్రలో అరుదైన ఘటన



అంతర్జాతీయ క్రికెట్‌లో అరుదైన ఘటన చోటు చేసుకుంది. పాకిస్తాన్ ట్రై సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో నిన్న (ఫిబ్రవరి 10) జరిగిన మ్యాచ్‌లో ప్లేయర్లు లేక సౌతాఫ్రికా జట్టు ఫీల్డింగ్ కోచ్‌ను బరిలోకి దించింది. మెజార్టీ శాతం ఆటగాళ్లు సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో ఇరుక్కుపోవడంతో ఈ టోర్నీలో సౌతాఫ్రికాకు ఆటగాళ్ల కొరత ఏర్పడింది. ఈ టోర్నీ కోసం? సౌతాఫ్రికా సెలెక్టర్లు కేవలం 12 మంది సభ్యుల జట్టును మాత్రమే ఎంపిక చేశారు. ఈ 12లోనూ ఇద్దరు ఆటగాళ్లు ఎమర్జెన్సీ మీద మైదానాన్ని వీడటంతో ఆ జట్టు ఫీల్డింగ్ కోచ్ వాండిలే గ్వావు తప్పనిసరి పరిస్థితుల్లో సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా బరిలోకి దిగాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇలాంటి ఘటనలు చాలా అరుదుగా జరుగుతాయి. అయితే ఇలాంటి ఘటన సౌతాఫ్రికాకు మాత్రం కొత్తేమీ కాదు. గత సీజన్‌లో అబుదాబీలో జరిగిన ఓ మ్యాచ్‌లో ఆ జట్టు ఆటగాళు అస్వస్థతకు గురికావడంతో బ్యాటింగ్ కోచ్ జేమీ డుమినీ సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా బరిలోకి దిగాడు. ఈ విషయాన్ని పక్కన పెడితే.. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికాను న్యూజిలాండ్ 6 వికెట్ల తేడాతో ఓడించి, ఫైనల్‌కు చేరింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా.. అరంగ్రేటం ఆటగాడు మాథ్యూ బ్రీట్జ్కే (150) శతక్కొట్టడంతో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. ఈ సెంచరీతో బ్రీట్జ్కే వన్డే అరంగేట్రంలో 150 పరుగుల మార్కును తాకిన తొలి బ్యాటర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో వియాన్ ముల్డర్ (64) అర్ధ సెంచరీతో.. జే స్మిత్ (41) ఓ మోస్తరు స్కోర్లతో రాణించారు. కెప్టెన్ బవుమా (20), కైల్ వెర్రిన్ (1), ముత్తుసామి (2) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, విలియమ్ ఓరూర్కీ తలో రెండు వికెట్లు పడగొట్టగా.. బ్రేస్‌వెల్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్.. కేన్ విలియమ్సన్ (133) అజేయ శతకంతో విరుచుకుపడటంతో మరో 8 బంతులు మిగిలుండగానే విజయతీరాలకు చేరింది. డెవాన్ కాన్వే (97) తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నప్పటికీ.. న్యూజిలాండ్ గెలుపుకు గట్టి పునాది వేశాడు. విలియమ్సన్.. గ్లెన్ ఫిలిప్స్‌తో కలిసి (28 నాటౌట్) న్యూజిలాండ్‌ను గెలుపు తీరాలు దాటించాడు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో విల్ యంగ్ 19, డారిల్ మిచెల్ 10, టామ్ లాథమ్ డకౌటయ్యారు.సౌతాఫ్రికా బౌలర్లలో ముత్తుసామి 2, ఈథన్ బాష్, జూనియర్ డాలా తలో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసిన విలియమ్సన్ వన్డేల్లో అత్యంత వేగంగా 7000 పరుగులు పూర్తి చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. ఈ టోర్నీలో రేపు (ఫిబ్రవరి 12) జరుగబోయే మ్యాచ్‌లో (పాకిస్తాన్ వర్సెస్ సౌతాఫ్రికా) విజేత ఫిబ్రవరి 14న జరిగే ఫైనల్లో న్యూజిలాండ్‌తో తలపడుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు పాకిస్తాన్‌లో జరుగుతున్న టోర్నీ కావడంతో ఈ టోర్నీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

# స్టార్ హీరోకు నాకు మధ్య గ్యాప్ వచ్చింది

## కారణం ఏంటో చెప్పిన శ్రీనివాస్ రెడ్డి



కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించే నటుల్లో శ్రీనివాస్ రెడ్డి ఒకరు. కమెడియన్ గా ఎన్నో పాత్రల్లో మెప్పించారు ఈ టాలెంటడ్ నటుడు. తన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు శ్రీనివాస్ రెడ్డి. కమెడియన్ గానే కాదు హీరోగానూ సినిమాలు చేసి మెప్పించారు. ఎన్నో సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న శ్రీనివాస్ రెడ్డి ఓ స్టార్ హీరో సినిమాలో మాత్రం ఎక్కువగా కనిపించడం లేదు. దాంతో ఆ స్టార్ హీరోకు శ్రీనివాస్ రెడ్డి మధ్య ఎదో అయ్యిందని గుసగుసలు వినిపించాయి. అయితే ఆ స్టార్ హీరో ఎవరు.? ఆయనకు శ్రీనివాస్ రెడ్డికి మధ్య ఏం జరిగిందో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తో ఎంతో క్లోజ్ గా ఉండేవారు. కానీ ఆతర్వాత ఈ ఇద్దరి మధ్య గ్యాప్ వచ్చింది. దాని గురించి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నిజమే ఎన్టీఆర్ కు నాకు చిన్న గ్యాప్ వచ్చింది. మొదట్లో చాలా క్లోజ్ గా ఉండేవాళ్ళం. దాని తర్వాత ఆయనకు పెళ్లి అవ్వటం, నాకు పెళ్లి అవ్వటం, నేను వేరే సినిమాల్లో ఉండి ఇంపార్టెన్స్ లేకపోవడంతో నేను ఈ సినిమాలో చేయకూడదులే అనుకోవడం కావచ్చు. ఏదైనా చిన్న గ్యాప్ వచ్చిన మాట వాస్తవం. దానికి చుట్టుపక్క క్యారెక్టర్లు హెల్ప్ అవుతాయి. ఏదైనా మన గురించి ఒకటి చెవిలో పెడితే ఎన్టీఆర్ కూడా ఆలోచిస్తారు. కానీ ఫోర్స్ ఎక్కువ ఉంటే సరేలే అంటారు. ఆయనకు అది లేకపోయినా ఆ చుట్టుపక్కన ఉన్నోళ్ళు నన్ను కట్ చేసి ఉండొచ్చు. మంచి రిలేషన్ ఉండేది తారక్ తో నాకు. అప్పట్లో నేను ఆయన ఎలక్షన్ లో ప్రచారానికి వెళ్ళినప్పుడు. వాళ్ళు చేసిన ప్లాన్ అద్భుతం. ఇన్ని ఇంత ప్రచారం ఇంత గ్యాప్ లో ఆయనకి ఎంటర్ టైన్మెంట్ ఫ్రెండ్స్. ఫస్ట్ సెక్టార్ లో రాజీవ్ ఎంటర్ అవుతాడు. దాని తర్వాత సమీర్ ఎంటర్ అవుతాడు. దాని తర్వాత రాఘవ్ ఎంటర్ అవుతాడు. రఘు ఎంటర్ అవుతాడు. అందరూ ఫ్రెండ్స్ అందరూ బాగా క్లోజ్. నేను ఖమ్మం ఎంటర్ అయినప్పుడు నేను వస్తాలే అన్నాను చెప్పి ఖమ్మం ఎంటర్ అయిన దగ్గరనుంచి ఎన్టీఆర్ తో నేను ఉన్నాను. ఖమ్మంలో అద్భుతమైన సెలబ్రేషన్ జరిగింది. భారీ ఎత్తున జనం వచ్చారు. మొత్తం ఆ ప్రచారంలో ఖమ్మం టాప్. అది అయిపోయిన తర్వాత అందరం కార్లలో బయలుదేరాం. తారక్ కారులో ఎక్కాలి నేను. ఎక్కు అన్నాడు. నేను ఒక బ్యాగు తెచ్చుకున్నాను. ఆ బ్యాగు వెనక కారులో ఉంది తెచ్చుకుంటా అని అది తెచ్చుకునే లోపు ఇంకొకళ్ళు ఎవరో ఎక్కారు. ఆ బండి బయలుదేరిపోయింది. ముందు వెళ్ళిపోయింది అది. సర్లే అని నేను వెనక కారోలో ఎక్కా.. కొంచెం దూరం వెళ్ళిన తర్వాత ఓ బండి కింద పడి ఉంది. దిగి వెళ్తూ ఉంటే ఒక పిచ్చి అతను ఉన్నాడు. బాగా డస్టీగా.. ఒక పిచ్చి అతను. ఆయనతో ఎవరో మాట్లాడుతున్నారు. మేము అటు వెళ్లి ఆ బండి లాగి చూస్తే దాంట్లో తారక్ లేడు. ఎక్కడున్నాడబ్బా అని చూస్తే.. ఆ బాగా డస్టీగా పైనుంచి కింద దాకా అసలు గుర్తుపట్టే విధంగా తారక్ ఉన్నాడు. చూస్తే అదేంటన్నా ఎలా ఉన్నావంటే.. తలనుంచి బ్లడ్ వస్తుంది. నేను నా బ్యాగ్ లో ఉన్నటువంటి వాటిని తలకు చుట్టేసాను.ఆతర్వాత కిమ్స్ కి తీసుకొచ్చేశారు. ఆ ప్రాసెస్ లో ఒక అతను సడన్ గా కావాలని అన్నాడో లేకపోతే సెటైర్ గానో ఒక మాట అన్నాడు. నువ్వు అడుగుపెట్టావు యాక్సిడెంట్ అయింది అన్నాడు. నాకు కిందనుంచి మొత్తం షేక్ వచ్చింది బాడీ ఒకేసారి. ఏంది ఇంత మాట అనేశాడు అని నేను తిరిగి రీటర్న్ ఇచ్చాను.




# సంక్రాంతికి వస్తున్నాం హీరోయిన్ కొత్త సిరీస్

ఈ మధ్య సీక్వెల్స్ అనేవి సర్వసాధారణమైపోయాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు హిట్టయ్యాయంటే చాలు దానికి కొనసాగింపుగా రెండో భాగం, మూడో భాగం తీస్తూనే ఉన్నారు. తాజాగా తమిళ క్రైమ్ థ్రిల్లర్ 'సుడల్: ది వోర్టెక్స్' వెబ్ సిరీస్‌కు సీక్వెల్ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఐశ్వర్య రాజేశ్ కదీర్ ప్రధాన పాత్రలో నటించిన ఈ థ్రిల్లర్ సిరీస్ ఫిబ్రవరి 28 నుంచి అమెజాన్ ప్రైమ్‌లోకి రానుంది. ఈ విషయాన్ని ప్రైమ్ వీడియో అధికారికంగా వెల్లడించింది. ఇది చూసిన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. తమిళంలో వచ్చిన బెస్ట్ సిరీస్‌లో సుడల్ ఒకటి అని.. ఇన్నాళ్లకు రెండో పార్ట్ రిలీజ్ చేస్తుండటం సంతోషంగా ఉందని కామెంట్లు చేస్తున్నారు. సుడల్ మొదటి భాగం 2022లో అమెజాన్ ప్రైమ్‌లో రిలీజైంది. పార్తీబన్, కదీర్, ఐశ్వర్య రాజేశ్, శ్రేయారెడ్డి ముఖ్యపాత్రలు పోషించారు. పుష్కర్–గాయత్రి జంట కథ అందించగా బ్రహ్మ అనుచరణ్ దర్శకత్వం వహించారు. రెండో భాగానికి కూడా వీళ్లే పని చేస్తున్నారు.

**సుడల్ కథేంటి?**

తమిళనాడులోని సాంబలూరు అనే చిన్న గ్రామంలో ప్రజలు సిమెంట్ ఫ్యాక్టరీపై ఆధారపడి జీవనం సాగిస్తారు. ఆ ఫ్యాక్టరీ ప్రారంభించిన సమయంలో ఓ అమ్మాయి కనిపించకుండా పోతుంది. దాదాపు పాతికేళ్ల తర్వాత ఫ్యాక్టరీ తగలబడుతుంది. అప్పుడు ఫ్యాక్టరీ యూనియన్ లీడర్ షణ్ముఖం (పార్తిబన్) కూతురు నీల కనిపించకుండా పోతుంది. మరి ఆ అమ్మాయిలు ఏమయ్యారు? నీల సోదరి నందిని (ఐశ్వర్య రాజేశ్) సొంతూరిని వదిలేసి కోయంబత్తూరులో ఎందుకుంటోంది? ఈ మిస్సింగ్‌ల వెనక నీల హస్తం ఉందా? అనే ఆసక్తికర అంశాలతో సిరీస్ ఉత్కంఠగా సాగుతుంది. ఈ సిరీస్ మొత్తం ఎనిమిది ఎపిసోడ్‌లతో ఉంటుంది



# 'స్వాగ్' చూపించాడు.. 'సింగిల్' అవతారమెత్తాడు

విలక్షణ చిత్రాలతో యువ ప్రేక్షకుల్లో తనకంటూ ఒక ఫాలోయింగ్ సంపాదించుకున్న నటుడు.. శ్రీ విష్ణు. ముందు క్యారెక్టర్ రోల్స్ చేసినా.. తర్వాత హీరో పాత్రలకు మారి, హిట్లు కొట్టడంతో తన స్థాయి పెరిగింది. శ్రీ విష్ణు సినిమా అంటే ఏదో ఒక వైవిధ్యం ఉంటుందనే భరోసా ప్రేక్షకుల్లో ఉంది. గత ఏడాది అతను 'స్వాగ్' మూవీతో ప్రేక్షకులను పలకరించాడు. విడుదలకు ముందు ఈ సినిమా మంచి హైపే తెచ్చుకుంది. కానీ ఆ అంచనాలకు తగ్గట్లు సినిమా లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఐతే బాక్సాఫీస్ దగ్గర ఓ మోస్తరు ఫలితాన్ని అందుకున్న ఆ చిత్రం.. ఓటీటీలో మాత్రం మంచి ఆదరణ దక్కించుకుంది. కొన్ని రోజుల పాటు ఆ సినిమా సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. థియేటర్లలో సరిగా ఆడకపోయినా.. ఈ స్పందన శ్రీ విష్ణుకు ఆనందాన్ని ఇచ్చే ఉంటుంది. ఈ ఉత్సాహంలో అతను తన కొత్త సినిమాల పనిలో పడిపోయాడు. తన నెక్స్ట్ రిలీజ్‌కు సంబంధించి ఈ రోజు అప్‌డేట్ కూడా వచ్చింది.శ్రీ విష్ణు నటిస్తున్న కొత్త చిత్రం పేరు ఈ రోజు ప్రకటించారు. 'సింగిల్' అనే ట్రెండ్ టైటిల్ పెట్టారీ చిత్రానికి. సోషల్ మీడియా కాలంలో పెళ్లి కాని వారిని సింగిల్ అని సంబోధిస్తూ కామెంట్లు చేయడం కామన్. ఈ మాట బాగా పాపులర్ అయింది. కాబట్టి ఇది యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే టైటిల్ అనే చెప్పాలి. ఈ సినిమా ఫస్ట్ లుక్ కూడా ఇంట్రెస్టింగ్‌గా కనిపిస్తోంది. శ్రీ విష్ణు నుంచి యూత్ ఆశించే అల్లరి ఈ సినిమాలో ఉంటుందనే అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద నిర్మాణ సంస్థ ప్రొడ్యూస్ చేస్తుండడం విశేషం.



# బ్యాడ్ లక్ అంటే ఈ అమ్మడిదే!

## యంగ్ హీరో సినిమా కోసం 1000కోట్ల సినిమాను మిస్ చేసుకుంది

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ.. దూసుకుపోతున్నారు. కొంతమంది స్టార్ హీరోల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు.అలాగే మరికొంతమంది. డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. తాజాగా ఓ హీరోయిన్ యంగ్ హీరో సినిమా కోసం ఏకంగా రూ. 1000 కోట్ల భారీ సినిమా ఆఫర్ మిస్ చేసుకుంది. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.? అవకాశం తలుపు తట్టడమే గొప్ప విషయం. కానీ ఈ అమ్మడి భారీ బ్లాక్ బస్టర్ సినిమాను మిస్ చేసుకోవడంతో అభిమానులు తెగ ఫీల్ అవుతున్నారు. ఇంతకూ ఆ అమ్మడు ఎవరు.? ఆమె మిస్ చేసుకున్న భారీ బడ్జెట్ మూవీ ఏది.? ఒక్కసారి చూద్దాం.! యంగ్ హీరో సినిమా కోసం భారీ బ్లాక్ బస్టర్ మూవీ మిస్ చేసుకున్న హీరోయిన్ ఎవరో కాదు. లైగర్ బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో ఈ భామ క్రేజీ హీరోయిన్ గా పేరుతెచ్చుకుంది. తన అందాలతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది ఈ వయ్యారి. ఇక తెలుగులో అనన్య విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. దాంతో తిరిగి బాలీవుడ్ కు చెక్కేసింది. ఇటీవలే ఆమె తండ్రి లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని షాకింగ్ కామెంట్స్ చేశారు. అనన్య నటించిన సినిమాలు ప్రేక్షకులను మెప్పించలేకపోతున్నాయి. ఆమె చేసిన సినిమాలన్ని వరుసగా ఫ్లాప్ అవుతున్నాయి. దాంతో ఓ భారీ సక్సెస్ కోసం ఎదురుచూస్తుంది. ఈ నేపథ్యంలో ఆయనకు డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో దిట్ట. ఆయనతో సినిమా చేయడానికి స్టార్ నటీనటులు ఎదురుచూస్తారు. ఇంతియాజ్ అలీ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఉండటంతో డేట్స్ అడ్జెస్ట్ కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట. ఇప్పుడు ఇదే వార్త బాలీవుడ్ లో జోరుగా షికారు చేస్తుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com